నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 27 అక్టోబరు 2024
పేజీలు 8

## అట్టహాసంగా సభ్యత్వ నమోదు ప్రారంభం



8 లో...



## ప్రతి కార్యకర్త టీడీపీ నూతన సభ్యత్వం తీసుకోవాలి: కుమార్ స్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల క్షేమంతో పాటు, కార్యకర్తలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీని అని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో నూతన సభ్యత్వం తీసుకొని నూతన సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి కార్యకర్త నూతన సభ్యత్వం తీసుకోవాలి, పార్టీ సభ్యత్వమే కాకుండా అర్ధాంతంగా కార్యకర్త చనిపోతే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, మత్తి శ్రీనివాసరావు, మత్తి రామకృష్ణ, సొంటి కోటయ్య, విసంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులు సందర్శించిన మున్సిపల్ కమీషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో శనివారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. జమ్ములపాలెం రోడ్డు డంపింగ్ యార్డ్ నందు గల మురుగునీటి శుద్ధి కర్మాగార నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. సంబంధిత సిబ్బందితో నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 31 వ వార్డు పెయింటర్స్ కాలనీ నందు గల మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలే టీడీపీ కుటుంబ సభ్యులు



రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలే... కుటుంబ సభ్యులని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎస్ మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదుతో భీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగానే శివప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కర్యదర్శి పంతాన్ని మురళీధరరావు, సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, సుబ్రమణ్యం, కార్యాలయ వ్యక్తిగత సహాయకులు యార్లగడ్డ ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు

## నేడు కూడా విద్యుత్ బిల్లులు చెల్లింపు అవకాశం

బాపట్ల, మేజర్‌న్యూస్: 27-10-24 ఆదివారం కూడా అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు తెరువబడి ఉంటాయని. అద్దంకి, చీరాల, బాపట్ల డివిజన్ లో విద్యుత్ వినియోగదారుల తమ కరెంట్ బిల్లులు కట్టుకోవడాని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బాపట్ల జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ జి ఆంజనేయులు తెలియ పరిచారని చెప్పారు బాపట్ల విద్యుత్ ఏఈ బోలగాని సాయి శ్రీనివాస్.

# మహిళల సమస్యలు తెలుసుకోవడానికి పల్లెనిద్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు వివరించి వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దూర్ కాలనీలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు. కాలనీలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై స్థానికంగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలను ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఏదైనా సమస్య ఎదురైతే మహిళలు పోలీస్ స్టేషన్‌కు వచ్చి చెప్పుకోవాలంటే ఇబ్బందిగా భావిస్తారన్నారు. అందువలన మహిళల యొక్క సమస్యలను తెలుసుకోవ డానికి పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా మీ మధ్యకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు చీరాల రూరల్ సిఐ పి.శేషగిరిరావు, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వేటపాలెం ఎస్సై ఎమ్.వెం కటేశ్వర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గు న్నారు. పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్లవారి పాలెం గ్రామంలో ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్ నిర్వహించారు. ఈపురు పాలెం ఎస్సై శివకుమార్ గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చినపులుగు వారి పాలెం గ్రామంలో బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు నిర్వహించారు.

## పోలీసులకు వ్యాసరచన పోటీ



బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేర కు శుక్రవారం జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలీస్ సిబ్బందికి ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు అను అంశం పై వ్యాసరచన పోటీలను పోలీస్ అది కారులు నిర్వహించారు. ఈ పోటీలలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమా జంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు అహ ర్నిశలు కృషిచేస్తారన్నారు. ప్రతి ఒక్కరికి ఒక కుటుంబం ఉం టుంది, కానీ పోలీస్ మాత్రం తన కుటుంబంతో పాటు సమా జాన్ని కూడా తన కుటుంబంలో భాగంగా భవిస్తాడన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించేందుకు తమ ప్రాణత్యాగాలకు కూడా వెనుకాడరని తెలిపారు. పోలీస్ సిబ్బందిలో వున్న ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చడం జరిగిందన్నారు. వ్యాసరచన పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు, బహు మతులు అందజేస్తామని తెలిపారు.

# వైద్య వృత్తిలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



నగరం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందించాలని, వైద్య వృత్తిలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా గణాంకాధికారి పి. వేణు హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని బోర మాదిగపల్లి, పెద్దవరం గ్రామాల్లో ఆయనతోపాటు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిహెచ్. మల్లిఖార్జున, లక్ష్మణ్‌లు పర్యటించి ఆయా సబ్ సెటర్లలోని రికార్డులను పరిశీలించారు. కొందరు గర్భవతు లను పిలిచి వైద్య సిబ్బంది అందించే సేవలను అడిగి తెలు సుకున్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలకు వెళ్ళి విద్యా ర్థులకు హెచ్‌బి పరీక్షలు చేశారో లేదో విచారించి, అక్కడి రికార్డులను పరిశీలించారు. ఏఎన్ఎంలు నమోదు చేసిన గర్భవతులు, టీకాలు రిజిష్టర్లను, ఎంఎల్‌హెచ్‌పి రికార్డుల ను పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో చిన మట్లపూడి, ధూళిపూడి పిహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ మంజూష, డాక్టర్ నజీలాపర్వీన్, సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, హెచ్ఇఓ శ్రీనివాసులురెడ్డి, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఎం ఎల్‌హెచ్‌పిలు, ఆషా వర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికలకు దరఖాస్తు చేసుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ ఏబీఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేం ద్రప్రసాద్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. పట్ట భద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకొని ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థుల లను ఓటర్లుగా నమోదు చేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకొని ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఓటర్లంతా దరఖాస్తు చేసుకునేలాగా ఆయా ప్రాంతాల గ్రాడ్యుయేట్లు చొరవ తీసు కోవాలని కోరారు. నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసు కునేందుకు అవకాశం ఉందన్నారు. కార్య క్రమం లో కార్యాలయ వ్యక్తిగత సహాయకులు యార్లగడ్డ ధర్మతేజ, వివిధ కళాశాలలు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఫోకస్ ఐ కేర్‌లో దీపావళికి ప్రత్యేక సేవలు



రేపల్లే, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించేందుకు ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రత్యేక సేవలు అందిస్తుందని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కిషోర్ బాబు తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ నందు 50 సంవత్సరాల వయసు పైబడిన వారికి ఉచిత కంటి పరీక్షల నిర్వహణతో పాటు కళ్ళజోళ్ళు పై 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు. కంటి ఆపరేషన్ లపై కూడా 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. 30 వేల రూపాయల ఖరీదయ్యే కంటి ఆపరేషన్ ను కేవలం 15 వేలకే చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శుక్లాలను ఆపరేషన్ ద్వారా తొలగించేందుకు అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా యన్నారు. ఫ్యాకో పరికరం ద్వారా శుక్లాలను కంటి నొప్పి, కుట్లు, కట్లు, కోత లేకుండా లేజర్ ద్వారా కంప్యూటర్ వద్దతిలో చేయ వచ్చునని తెలిపారు. దీపావళి సందర్భంగా ఫోకస్ ఐ కేర్ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాడైపోయిన త్రాగునీటి పైప్ లైన్‌కి మరమ్మత్తులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయితీలోనిప్రజలకు అందించే త్రాగునీటి పైప్లైన్ కాపులు కాలనీ సమీపంలో పైప్ లైన్ ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభం ఓరిగి పైపు మీద పడటంతో ఆ భగమంత పగిలి దిగువ ప్రాంతాలకు త్రాగునీరు వెళ్లకపోవడంతో వచ్చిన సమాచారం మేరకు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ప్రాంతాన్ని శనివారం పరిశీలించి జెసిపి సహాయంతో తన సిబ్బందితో పాడైపోయిన పైపులైను పునర్ధరించి ప్రజల త్రాగునీటి సమస్య తీర్చారు.

## భూ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలి



నగరం, మేజర్‌న్యూస్: రైతులు తమ భూముల విషయంలో ఎలాంటి సమస్యలున్నా అర్జీల రూపంలో తమ దృష్టికి తీసుకురావాలని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. శనివారం స్థానిక మండల పరిధిలోని పమిడిమర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన రీసర్వే గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు తమ సమస్యల పరిష్కారానికి ఇలాంటి రీసర్వే సభలు ఉపకరిస్తా యని, సమస్యలున్న ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసికోవాలన్నారు. సభలో 6 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి తగిన చర్యలు గైకొంటామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఎన్. సత్యనారాయణ, విఆ ర్‌ఓలు, విఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

## గరటయ్య వివాహ వేడుకలో టీడీపీ నేతలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త గిద్ద తిరపతయ్య కుమారుడు గరటయ్య వివాహం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర, తిరుపతిరెడ్డి, మురహరి శ్రీనివాసులు, గిద్ద గరటయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఒంగోలులో అభివృద్ధి పనులు ముమ్మరం

**రూ 1.30కోట్లతో మంగమ్మ కాలేజీ వద్ద నుండి కర్నూల్ రోడ్డు వరకు తారురోడ్డు**

**భూమి పూజలో ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో అభివృద్ధి పనులు ముమ్మరం చేయనున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. రూ 1.30 కోట్లతో మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద నుండి కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద వరకు తారురోడ్డుకు భూమిపూజ చేశారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, గుంటూరు వెస్ట్ శాసనసభ్యులు గల్లా మాధవితో కలిసి దామచర్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నగర అభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు గణన సరే, 2021 జనగణన సంగతేంటి...?

**– కుక్కల్ని, గాడిదల్నీ లెక్కిస్తున్నారు**

**ఎస్సీ ఎస్టీ బీసీ కుల గణన మాత్రం చేయరు**

**– దళిత నేత నీలం నాగేంద్రరావు ఆగ్రహం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా 21వ పశు గణన చేపట్టిన కేంద్ర ప్రభుత్వం 2021లో జరగాల్సిన జనగణనను వాయిదా వేస్తోందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, జన గణన వాయిదాతో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలోనే దేశంలోని పశువుల్ని, మనుషుల్ని లెక్కించే వారన్నారు. పశువుల్ని జాతుల వారీగా, మనుషుల్ని మతాల వారీగా, కులాల వారీగా లెక్కించారన్నారు.

2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కోరుకున్న 400 స్థానాలు వచ్చినట్లయితే, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దుచేసి, కులాన్ని బట్టి మనిషికి విలువనిచ్చే మను ధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టే వారన్నారు. 400 సీట్లు వస్తాయనే ధీమాతో 2021 జనాభా లెక్కల్ని బిజెపి అడ్డుకుందన్నారు. రాజ్యాంగం మారితే ఎస్సీ ఎస్టీ ప్రయోజనాలను తగ్గించటం మనువాదుల ప్రధాన ఎజెండా అన్నారు. తాము ఆశించినట్లుగా 400సీట్లు రాకపోవడంతో, జనగణనను జరిపించాలని ఎస్సీ ఎస్టీలు డిమాండ్ చేయకుండా, వారి దృష్టి మరల్చేందుకు ఎస్సీ ఎస్టీల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు వర్గీకరణ పేరుతో మోడీ ప్రభుత్వం అగ్గి రాజేసిందని నాగేంద్ర మండిపడ్డారు.

## ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పొదిలి, మేజర్‌న్యూస్: రసాయనిక ఎరువులు, పురుగు మందులు విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జైనులుద్దీన్ హెచ్చరించారు. మండల పరిధిలో ఎరువులు, పురుగుమందుల దుకాణదారులకు శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు షాపులలో ఉన్న ఎరువులు నిల్వల గురించి రిపోర్టులు తీసుకోవడం జరిగింది. పురుగుమందుల నాణ్యత లో లోపాలు ఉన్నట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని డీలర్స్ కు సూచించారు. ప్రతి షాపులో బోర్డులు రేట్లు విధిగా పెట్టాలని రైతులు కొన్న సరుకులకు బిల్లులు ఇవ్వాలని స్టాక్ రిజిస్టర్ బిల్లు పుస్తకాలు ఎప్పటికప్పుడు రాయాలని డీలర్స్ ను ఆదేశించారు.బిల్లులు కాకుండా ఎరువులు కానీ నాసిరకం పురుగు మందులుగాని తెచ్చినట్లయితే కఠినంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## దళితులపై దాడి చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలి

**– కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళితులపై దాడి చేసినటువంటి వారిని వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులపై పదేపదే దాడులు దుర్మార్గాలు దౌర్జన్యాలు జరుగుతా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చూస్తూ ఊరుకోటం సరైనటువంటిది కాదని వెంటనే దళితులపై దాడి చేస్తున్నటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించి దళితులకు తగిన న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని దానికి పోలీసు యంత్రాంగం కూడా దళితులకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు వి.మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఈఓకు హెచ్ఎం శ్రీదేవి అభినందనలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏ.కిరణ్‌కుమార్‌ను ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టిన ఏ. కిరణ్‌కుమార్ కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## పోలీసుల వలయంలో ఒంగోలు

**– నగరంలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్**

**– జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరిక**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా, రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ఎస్పీ ఆదేశాలతో ఒంగోలు నగర పరిధిలో 61 ప్రధాన ఏరియాలతో పాటు ముఖ్య కూడళ్ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ డ్రైవ్‌లో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, ఇద్దరు డిఎస్పీలు, 10మంది సిఐలు, 40 మంది ఎస్సైలు, సిబ్బంది సుమారు మొత్తం 500 మంది ఉన్నారు. సరైన లైసెన్స్, రిజిస్ట్రేషన్, పత్రాలు లేనివి, ఇన్సూరెన్సు, మాడిఫైడ్ సైలెన్సర్లు, మైనర్ డ్రైవింగ్, త్రిపుల్ రైడ్, ఇన్సూరెన్సు, నంబర్ ప్లేట్లు లేని, ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న 795 వాహనాలను తనిఖీ చేసి పలు వాహనాలకు చలానా, సీజ్ చేయటం,45 ఆటోలు పట్టుకోవటం జరిగింది. నెంబర్ ప్లేట్లు సరిగా లేని సుమారు 900బైకులకు నెంబర్ కనిపించే విధంగా బైకులకు ప్లేట్లను ఏర్పాటు చేయించారు. ఈ డ్రైవ్‌లో రెండు దొంగ బైకులను పట్టుకోవటం గమనార్హం. ఈ స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న సమయంలో జిల్లా ఎస్పీ అద్దంకి బస్టాండ్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్, చర్చిసెంటర్, మామిడిపాలెం, మంగమూరు జంక్షన్ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ తీరు, ట్రాఫిక్ సమస్యలను ప్రత్యేక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. ఈతనిఖీలో జిల్లాలోని ఏఎస్పీ(అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్‌కుమార్, ఒంగోలు వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు సబ్ డివిజన్ సిఐలు, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ జోన్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పేస్ విద్యార్థి



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరము ఈ.సీ.ఈ. విభాగం చదువుతున్న ఆర్. రాహుల్ ఈ నెలలో 19వ 20వ తేదీలలో జరిగిన ఎస్. ఆర్.కె.టి (భీమవరం)కళాశాల నందు జేఎన్టీయూకే అంతర్ కళాశాల బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. అందులో అత్యంత ప్రదర్శన కనబరిచి యూనివర్సిటీ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని కళాశాల సెక్రటేరియట్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అభినందించారు.ఈ అభినందన సభలో శ్రీధర్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థి ఈనెల 27 నుండి 29 వరకు ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీ తమిళనాడులో జరగబోయే అంతర విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని అందులో విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సి.వి సుబ్బారావు, ఈ.సీ.ఈ విభాగాధిపతి డాక్టర్ అప్పారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ రూపాకేష్, ఫిజికల్ డైరెక్టర్స్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## 'ప్రజాస్వామ్య ప్రస్థానం' పుస్తకం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేనని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్దిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలు జిల్లా కోర్టు సముదాయంలోని ఆయన కార్యాలయంలో, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు అనిశెట్టి సాయి కుమార్ రచించిన 'ప్రజాస్వామ్య ప్రస్థానం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. న్యాయవాది, జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వం వహించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ అన్ని వర్గాల పౌరుల రక్షణకు మన చట్టాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమానులేనని, సమానత్వ సాధన కోసం ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా ఉపకరిస్తుందో ఈ పుస్తకంలో సాయికుమార్ సమగ్రంగా చర్చించారని అన్నారు. మరొక మాజీ స్పెషల్ ప్రాసిక్యూటర్ పివిఆర్ రాఘవరావు మాట్లాడుతూ చట్టాల ఆచరణలో పోలీసులు న్యాయమూర్తుల పాత్రలు గురించి కూడా విశేషంగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది డీవిస్కే. చక్రవర్తి ఆడే రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి మందుగుండు విక్రయాలకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: దీపావళి మందుగుండు సామాగ్రి విక్రయించనున్న వ్యాపారులు తప్పని సరిగా అనుమతులు పొందాలని కొత్తపట్నం ఎస్సై సుధాకర్ ఆదేశించారు. శని వారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలీసు వారి నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి అమ్ముకునే అవకాశం ఉందన్నారు. అనుమతులు పొందకుండా విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి పొందిన వారు ఇసుక, నీరు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. జన సంచారం లేని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. మరి ముఖ్యంగా ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించకుండా చూసుకోవాలని కోరారు. ఎటువంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి స్వామి



మర్రిపూడి, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశ గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మరిపూడి ఎంపీ డీవో కార్యాలయం ఆవరణంలో ఏపీ.ఎమ్.ఐ పి.శాఖ ఆధ్వర్యంలో జరిగిన డ్రిప్పు మరియు స్పింక్లర్ల పరికరాల పంపిణీ కార్యక్రమనంతరం జరిగిన సభలో మంత్రి ము ఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భ ంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ రైతులు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని మైక్రో ప్రాజెక్టు పథ కం ద్వారా జిల్లాలో 33 కోట్ల 11 లక్షల 70 వేల రూపా యలు రైతులకు రాయితీ కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 77, హెక్టార్ల భూమికి రైతులకి డ్రిప్పు మరియు స్పిం క్లర్లపరికరాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ సిహెచ్ నర్సారె డ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ యర్రమోతు శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురజాల పోలయ్య, కాకర్ల సర్పంచ్ శివ,మాజీ టిడిపి మండల కన్వీనర్ ఎర్రం రెడ్డి వెంకట రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు సారెడ్డి యోగిరెడ్డి, లెక్కలు భాస్కర్, గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బాల నర్సయ్య, కొనిదెన మోహన్ రావు, ఎస్సీ విభా గం నాయ కులు గురజాల రాజేష్, ఇశ్రాయేలు, కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురజాల జార్జ్,జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫారమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, ప్లాన్ టెక్ పవర్, స్కిప్పర్ మెటల్ ఇండియా, ఫినోలెక్స్, మహేంద్ర, ప్రీమియర్, జైన్ ఇండియా తది తర ప్రైవేట్ కంపెనీల సిబ్బంది, డ్రిప్ మరియు స్పిం కర్లు స్టాల్స్ ను మంత్రి స్వామి స్వయంగా పరిశీలిం చి రైతులకు ఉపయోగించే పరికరాలను వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# సభ్యత్వ నమోదులో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకరావాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపి సభ్యత్వ నమోదులో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కనిగిరి ఎమ్యెల్యే డ్యాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో తెలుగు దేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శనివారం జరిగింది .సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశం ఏర్పాటు చేసి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే డ్యాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సభ్యత్వ నమోదుకు పునరుద్ధరించుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్యెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గతంలో రాష్ట్రంలో కనిగిరి నియోజకవర్గంకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని గుర్తు చేశారు. అంతకు మించి ఈ ఏడాది కష్టపడి ఇంకా మంచి గుర్తిం పు తీసుకురావాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వార్డులలో, ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు వాట్సాప్, టెలిగ్రామ్,వెబ్ లింక్ ద్వారా చేసుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, ఎమ్.వెంకటరెడ్డి, ఎస్.తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపి నాయకులు రాచమళ్ళ శ్రీనివాసరెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, ఎన్.మాలకొండయ్య, తుమ్మా ఆంజనేయరెడ్డి, రజాబ్, బ్రహ్మం గౌడ్, తిరుపాలు, బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, జంషీర్, అహ్మద్, ఐవి నారాయణ, వివిఆర్ మనోహరరావు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాల్గొన్నారు. మొదటిగా శాసనస భ్యులు అందరూ నారాయణరెడ్డి పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని, వంద రూపాయలు చెల్లించి ప్రతి తెలుగుదేశం కార్యకర్త వారి కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపు నిచ్చారు. పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందని కనుక ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో దాదాపు 50 వేల పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దానికి ప్రతి ఒక్కరూ సహకరించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవితకాల సభ్యత్వం తీసుకున్న మంత్రి అనగాని సోదరుడు



రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలు పుమేరకు ఆయన సోదరులు శివప్రసాద్ ప్రారంభించారు. అనగాని కుటుంబ సభ్యులు ఒకొక్కరు లక్ష రూపాయిలు చెల్లిం చి టీడిపి జీవితకాల సభ్యత్వం నమో దు చేసుకున్నారు. ఈ సందర్భగా మంత్రి సోదరులు శివప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సభ్యత నమోదుతో కార్య కర్తలకు భీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక అతిపెద్ద రాజకీ య పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. డిసెంబర్ 31 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు చెప్పారు. రూ.100 రూపాయల సభ్యత్వ నమోదుతో రూ .5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుం బానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు పార్టీ సభ్యత్వంతో బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. సహజ మరణనికి రూ .10 వేలు భీమ సౌకర్యం ఉందన్నారు. గతంలో కంటే అధికంగా పార్టీ సభ్య త్వాలు నమోదు చేయాలని కార్యకర్తల కు సూచించారు. నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్తకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడ పాటి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురళీధర్ రావు, పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు, సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు, కార్యాలయ వ్యక్తిగత సహాయకుడు యార్లగడ్డ ధర్మ తేజ, సుబ్రమణ్యం, సూర్య రాజు, సురేష్ పాల్గొన్నారు.

# మీ కుటుంబాలకు అండగా టీడీపీ



దర్శి, మేజర్‌న్యూస్: కార్యకర్తలు కదం తొక్కుతూ కదలి వచ్చి టిడిపి సభ్యత్వ నమోదును దిగ్విజయం చేయాలని, భవిష్యత్ తరాల బంగారు బాట తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని గొట్టిపాటి లక్ష్మి నివాసంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ కార్యకర్తల బలమే తెలుగుదేశానికి నిజమైన అండ ఆ బలంతోనే కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించింది. తెలుగుదేశం సభ్యత్వం అంటే ఒక ధైర్యం, ఒక అండ, ఒక క్రమశిక్షణ అలాంటి పార్టీలో నాకు సభ్యత్వం ఉంది అని గర్వంగా చెప్పుకునే నాయకత్వం మనకి ఉంది. ఆనాడు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి ఆరు నెలల్లో అధికారాన్ని అందించి పేద ప్రజల ఆశలకు అనుగుణంగా వారి అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అది కొనసాగింపుగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని కార్యకర్తలకు అండగా నిలుస్తూ 40సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. మన సభ్యత్వ రుసుము 100 రూపాయలు ఆ రుసుము మొత్తాన్ని తిరిగి కార్యకర్తలకు అందజేసే లక్ష్యంగా ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రాంతీయ పార్టీ ఏ దేశంలో లేదని గర్వంగా చెప్పుకోవచ్చు. గతంలో రెండు లక్షలు ఉన్న ఇన్సూరెన్స్ ను 5 లక్షలకు పెంచి కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇస్తున్నారు. లక్ష రూపాయలు సభ్యత్వంను గొట్టిపాటి లక్ష్మితోపాటు, కలవకొలను చంద్రశేఖర్, దారం సుబ్బారావు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్శిమాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గంలోని గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్, రాష్ట్ర కమిటీలలో ఉన్న క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, ఐ టిడిపి ఛాంపియన్స్, పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ పార్టీ ధ్యేయం: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అన్నారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో మొదటి శాశ్వత సభ్యత్వం తీసుకున్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ద్యేయం అని, వంద రూపాయలు చెల్లించి ప్రతి తెలుగుదేశం కార్యకర్త వారి కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందని కనుక ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో దాదాపు 50 వేల పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దానికి ప్రతి ఒక్కరూ సహకరించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబి రెడ్డి, బాపట్ల పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కరణం యజ్ఞేశ్వరరావు, నియోజకవర్గ గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదులో పార్టీ శ్రేణులు చురుకుగా పని చేయాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేసి సభ్యత్వ నమోదులో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు.శనివారం వేమూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేయాలన్నారు. ప్రతి 50 మందిలో ఐదుగురు సభ్యులు ఉండే విధంగా చూడాలన్నారు. బాపట్ల జిల్లాలోనే వేమూరు నియోజకవర్గం ప్రతిష్టాత్మకంగా ఉండే విధంగా పనిచేయాలని సూచించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ కార్యాలయం నుంచి ఆన్లైన్లో సభ్యత్వ నమోదు చేసేందుకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీ మీ గ్రామాల్లో పర్యటిస్తూ చేస్తారని, నాయకులు వారికి సహకారాన్ని అందించి సభ్యత్వ నమోదు జరిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,మండల పార్టీ అధ్య క్షులు దండే సుబ్బారావు, మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,షేక్ అనీఫ్, గొట్టిపాటి భానుగంగాధర్, వాకా ఆనందశేషు బాబు, గోపాలం సుబ్బారావు,వేల్పుల రవి ప్రసాద్, మన్నే పసి, దాది లక్ష్మణరావు,,కంచి సీతారామయ్య,లంకోజి మల్లేశ్వర రావు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ అభినందన పత్రాన్ని చిన్నాకు అందించిన ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట వెంకట రావు (చిన్నా) మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేసినందుకు అభినం దిస్తూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అభినందన పత్రాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చిన్నాకు అందజేశారు. శనివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ క్యాంపు కార్యాలయంలో చిన్నాను అభినందిస్తూ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం సాధించడానికి కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించడానికి టిడిపి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజలకు చేరువయ్యే విధంగా చేసిన కృషి అభినందనీయమని అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ ంలో టీడీపీ జనసేన బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత విస్తృతంగా ప్రజలకు తెలి యజేయాలని ఎమ్మెల్యే ఉగ్ర సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.





# పల్లెపాలెం అంటే నాకు ఎంతో ఇష్టం

- గ్రామాభివృద్ధికి పెద్ద పీట వేస్తాం
- కొత్తపట్నం నుండి బీచ్ వరకు డబల్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు
- సచివాలయ సిబ్బంది సిస్టం మార్చుకొని పని చేయాలి
- కె పల్లెపాలెం 'పల్లె పండుగ'లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం నుండి బీచ్ వరకు డబల్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం కే. పల్లెపాలెం సచివాలయం ఆవరణలో నిర్వహించిన పల్లె పండగ ప్రగతికి అండగా అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పల్లెపాలెం అంటే తనకు ఎంతో ఇష్టమని ఈ గ్రామంలో ఇచ్చిన 11 మేజర్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. పల్లెపాలెంలో 46 పనులతో రెండు కోట్ల ఆరు లక్షలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. 1326 అత్యధిక ఓట్ల మెజార్టీతో ఇక్కడ గెలిపించడం జరిగిందని అన్నారు. ఒంగోలు కొత్తపట్నం మండలాలకు 15 కోట్ల తో సిమెంట్ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నామ న్నారు. గతంలో సి సి రోడ్లు పైప్ లైన్లు మత్స్యకారులకు బోట్లు సబ్సిడీ వరల్డ్ పై సబ్సిడీ గత టిడిపి ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో 14 లక్షల కోట్లతో రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. టిడిపి హయాం లోని మండలంలో బ్రిడ్జిలు సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. మొటిమల కొత్తపట్నం రెండు కిలోమీటర్ల మేర రోడ్డు వేయలేక పోయారన్నారు. టిడిపి అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే టిడిపి అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా బదిలీలలో ఆలస్యమైందని అందువల్ల అభివృద్ధి లో అధికారులు పనులు చేయలేకపోయారన్నారు. సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించడంలో సిస్టం మార్చుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో మండలం మొత్తం ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ, వైద్యురాలు వైష్ణవి, మండల అధికారులు మండల టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ నరసింహారావు, మాజీ ఎంపీపీ నరసమ్మ, మాజీ సర్పంచ్ ప్రభు ప్రకాష్, మండల సచివాలయ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## పోలీస్‌శాఖ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి డా. డోల బాలవీరాంజనేయస్వామి



కొండేపి, మేజర్‌న్యూస్: అన్ని దానాల్లోకల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం కొండపి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ వారి సహకారంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, అన్నీ దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు కొండపి సర్కిల్ పరిధిలో సీఐ, ఎస్.ఐ లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. పోలీసు సిబ్బంది, యువత స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 50 యూనిట్స్ రక్తాన్ని దానం చేయండి అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ సంస్థ ఆద్వర్యంలో ఈ రక్తదాన శిబిరం లో సేకరించిన బ్లడ్ యూనిట్స్‌లో 30 శాతం ఒంగోలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి పంపడం జరుగుతుందన్నారు. సేకరించిన బ్లడ్ యూనిట్స్ లో 30 శాతం ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించడం పట్ల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలు కొరకు వచ్చే పేద వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి సిఐ సోమ శేఖర్, కొండపి, పొన్నలూరు, మర్రిపూడి ఎస్ఐలు ప్రేమ్ కుమార్, హనూక్, రమేష్, పోలీసు సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

## 43వ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్ సమావేశంలో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, మాధవి










ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో వైద్యరంగం మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు ఒంగోలులోని సాయి ఐటిఏ కన్వెన్షన్‌లో నిర్వహించిన 43వ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్ సమావేశంలో మంత్రి స్వామితో పాటు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవిలు పాల్గొని ప్రారంభించారు. జరిగిన సభలో మాట్లాడారు. రాష్ట్ర డెంటల్ సమావేశం ఒంగోలులో నిర్వహించడం అభినందనీయం. గతంలో డెంటల్ డాక్టర్లు అతి తక్కువ మందే ఉండేవారు, కానీ నేడు ఎక్కువ మంది డెంటల్‌లోనే వివిధ రకాల స్పెషలైజేషన్ చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతోషదాయకం అన్నారు. జూనియర్ డాక్టర్లు సీనియర్ డాక్టర్ల సలహాలు సూచనలతో ముందుకెళ్లాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ సుధాకర్ రాజు, డాక్టర్ రామచంద్ర రెడ్డి, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: నియోజక వర్గంలో వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న 24 మంది బాధితులకు 16 39 015 రూపాయల చెక్కులను మంత్రి గొట్టిపాటి స్థానిక పుట్ట వారి పాలెం అడ్డరోడ్డు నందుగల గుటిపాటి అతిథి గృహంలో అందజేశారు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మరో ఆరుగురికి 965200 రూపాయల loc లను మంత్రి గొట్టిపాటి బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే టిడిపికి పునాది రాళ్లు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది రాళ్లని ప్రతి కార్యకర్తను ఆపదలో ఆదుకునేందుకు పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు స్థానిక పుట్ట వారి పాలెం అడ్డు రోడ్డు నందు గల గొట్టిపాటి అతిథి గృహంలో పార్టీ సభ్యత్వ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు ఆపదలో నిస్సాహ్యాయులైన పార్టీ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని ఆయన తెలిపారు ముందుగా లక్ష రూపాయలు కత్తి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు చేవూరి వాసు రెడ్డి కొనికి గోవిందమ్మ అట్లా చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప

# 'బంగారు బాల్యం'పై ప్రత్యేక దృష్టి పెట్టండి

- 12-18 ఏళ్ల బాలికల వివరాలను పకడ్బందీగా సేకరించాలి
- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు అదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో 12-18 ఏళ్ల బాలికల వివరాలను పకడ్బందీగా సేకరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. వివాహాల నివారణపై జిల్లా యంత్రాంగం 'బంగారు బాల్యం' పేరుతో ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. శనివారం ఆయా అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. 3 - 6 ఏళ్ల చిన్నారులు ఎంత మంది ఉన్నారు. వారిలో ఎంతమంది అంగన్వాడీలలో ఉన్నారు. పాఠశాల వయస్సు పిల్లలు ఎంత మంది ఉన్నారు. వారిలో ఎంతమంది పాఠశాలలో ఉన్నారు. విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న తీరు, రక్తహీనత, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. బాల కార్మికులుగా పనిచేసి, విముక్తి పొందిన పిల్లలప్రస్తుత స్థితిగతులపై కలెక్టర్ ఆరా తీశారు. బాల్యం ప్రతి చిన్నారికి సంతోషమయంగా ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టినందున పాఠశాలల నుండి డ్రాపౌట్స్ లేకుండా, పోషకాహార లోపం లేకుండా, బాల్య వివాహాలు జరుగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. వీటికి సంబంధించిన డేటా పకడ్బందీగా నిర్వహించాలని ఆమె పునరుద్ఘాటించారు. తల్లిదండ్రులు లేకుండా బంధువుల వద్ద ఆశ్రయం పొందుతున్న ఆడపిల్లలు స్థితిగతులపైన ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో ఐ.సి.డి.ఎస్.పి.డి.మాధురి, ఆర్.బి.ఎ.స్.కె. నోడల్ ఆఫీసర్ భగీరథీ, కార్మికశాఖ డిప్యూటీ కమి షనర్ గాయత్రీదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ పద్మజ, జిల్లాబి.సి. సంక్షేమ అధికారి అంజల, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, డి.సి.పి.ఓ. దినేష్‌కుమార్, జిల్లా ఉపవిద్యాధికారి సామా సుబ్బారావు, డి.ఎల్.పి.ఓ.పద్మ, సి.డి.పి.ఓ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మాసురాజుకుంట, తిమ్మాపురంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం శనివారం ఉదయం జరిగినది. ఈ కార్యక్రమంలో దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని కూలర్లు, ఫ్రిజ్‌లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా నీరు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన నీరు తాగాలని చెప్పారు. శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. సీజనల్ డిసీజెస్ సంబంధించిన కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కమల కుమారి, వరలక్ష్మి, ఆశ వర్కర్స్, లలిత కుమారి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తాడివారిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు అజీమ్ బాషా తెలియజేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కందుకూరులో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్-14 బాలుర విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో కె.వెంకట కాశి నారాయణ మొదటి స్థానంలో, అండర్-17 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో ఎన్.అశోక్ రెండవ స్థానంలో నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు అని ప్రధానోపాధ్యాయులు అజీమ్ బాషా తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను, పిడి మోడి, రాజశేఖరను అభినందించారు.

## డీఎంహెచ్‌వో సంజీవిని వైద్యశాలను ఆకస్మిక తనిఖీలు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్మం: గుళ్లపల్లిలో ఉన్న సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ట్రామా సెంటర్ ను డిఎంహెచ్వో విజయమ్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ను, రికార్డులను వైద్యరోగ్య అధికారిణి పరిశీలించి మాట్లాడారు. హాస్పిటల్ కు వచ్చే రోగుల వివరాలు, వైద్య వివరాలు, ఓపి, వైద్య సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు రికార్డ్ లో నమోదు చేయాలన్నారు. రోగుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం ఆమె వైద్యులు రామకృష్ణ, హరీష్లకు తగు సూచనలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ,కార్యకర్తలతో కలిసి సభ్యత్వము నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# విద్యార్థులు బాగా చదువుకొని క్రమశిక్షణ అలవర్చుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓపెన్ హౌస్ లాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని, భవిష్యత్తులో వారికి చాలా ఉపయోగకరంగా వుంటుందని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పి టి.పి. విటలేశ్వర్ తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పి తుషార్ డూడి ఆదేశాల మేరకు అక్టోబర్ 26 శనివారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వివిధ పరికరాలు వాటి పనితీరు, సాంకేతిక సాధనలను గురించి, వేలిముద్రలు సేకరించు పరికరాలు వాటి ఉపయోగాల గురించి సంబంధిత అధికారులు విద్యార్థులకు వివరించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని వీక్షించడానికి బాపట్ల జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు విఐపి బందోబస్తులలో, ప్రధాన మైన కార్యాలయాలలో తనిఖీకి ఉపయోగించే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్, పాకెట్ స్కానర్, నాన్ లైనర్ జంక్షన్ డిటెక్టర్‌ల గురించి, భూమిలో పాతిపెట్టిన పేలుడు పదార్థాలను గుర్తించడానికి ఉపయోగించే డీప్ సెర్చింగ్ మెటల్ డిటెక్టర్ గురించి వివరించారు. కార్యక్రమం లో ఏ.ఆర్ డి.ఎస్.పి - చంద్ర మోహన్, ఎస్బి సిఐ- నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపద్బంధు సర్వీస్ సొసైటీ రక్తదానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని స్థానిక శ్రీశైలం వెళ్లే రూట్‌లో శ్రీనివాస లాడ్జి పక్కన ఆపద్బంధు సర్వీస్ సొసైటీ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ ఫౌండర్, ప్రభుత్వ వైద్యులు సాయి కిరణ్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద దోర్నాల్లోని భారతి సిమెంట్, జయ గోవర్ధన ట్రేడర్స్ ప్రొప్రైటర్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని పెద్ద దోర్నాల గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వలన తమ సొసైటీ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింత స్త్రీలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, ప్రాణ అపాయ స్థితిలో ఉన్నవారికి అత్యవసర సేవలు అందిస్తూ తమవంతుగా సహకరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసినట్లయితే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకోటేశ్వరరావు, ఆపద్బంధు సర్వీసెస్ సొసైటీ, మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ నిర్వాహకులు, సాయి కిరణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, దగ్గుల శివ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున్రెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మగౌరవానికి ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జున్ రెడ్డి, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్టు సుధాకర్ రెడ్డి అన్నారు. దోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్, అమ్మవారిశాల బజార్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి కుటుంబంలో 100 రూపాయల సభ్యత్వ నమోదు చేసుకోవాలని, ప్రమాద బీమాను 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డా శేషాద్రి, పి.చంటి, మౌలాలి, షేక్ ఇస్మాయిల్, శ్రీనివాస యాదవ్, గాలి తాతిరెడ్డి, ఎస్.కె.రఫీ, కటికల దానం, పటాన్ ఖాన్, ఎస్.కె.బాషా, తంగిరాల మధుసూదన్ రెడ్డి, చిన్న మౌలాలి, శ్రీను పాల్గొన్నారు.

# రీసర్వే సమస్యలపై రెవెన్యూ గ్రామ సభలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వే జరిగిన గ్రామాలలో సమస్యలపైన రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. శనివారం పుల్లలచెరువు మండలంలోని మానేపల్లి రెవెన్యూ గ్రామంలో సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా మండల డిప్యూటీ సర్వేయర్ వి.రాము నాయక్ పాల్గొని రైతులకి గ్రామ సభ ముఖ్య ఉద్దేశన్ని వివరించారు.ఈ గ్రామ సభలో మండల డిప్యూటీ సర్వేయర్ మాట్లాడుతూ రైతుల సమస్యలని నవంబర్ నెల చివరకి పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. మానేపల్లి గ్రామంలో రైతుల నుంచి మొత్తంగా 84 అర్జీలు స్వీకరించమని తెలిపారు. గతంలో పట్టా భూమిగా ఉన్న సర్వే నెంబర్ల అన్ని కూడా రీసర్వేలో ఇనాం భూములుగా మార్చాలని 1, 1బి అడంగల్ రావడం లేదని రైతులు 9 అర్జీలు వచ్చాయని తెలిపారు. పుల్లలచెరువులోని ప్రజా పరితి నిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామ రెవిన్యూ అధికారి కె.కృష్టయ్య, గ్రామ సర్వేయర్‌లు క్రిస్టిపాటి బాల వెంకట నరసింహ చారి, బుడి గాపోగు రవి కుమార్, గుమ్మా రామ కృష్ణ, బొల్లా నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ భీమా కార్యకర్తలకు ధీమా...!



కంభం, మేజర్‌న్యూస్: టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కంభంలోని 53వ బూతు నందు టిడిపి నాయకులు పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో సభ్యత్వం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. టిడిపి సభ్యత్వ నమోదు అనేది ఒక బృహత్తర కార్యమని, శనివారం నుండి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 10వేల రూపాయల మట్టి ఖర్చులను, 5లక్షల బీమా సౌకర్యమును కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు తెలియజేయడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డి.ఖాదర్ వలీ (చమన్), ఖాదర్ హుస్సేన్ మాజీ ఎంపిటిసి, షేక్ రజాక్ బాషా, సిరివెళ్ల రవి, షేక్ బషీర్, షేక్ ఇస్మాయిల్, రాజయ్య, హబీబుల్లా, డి.అలీ షా, డి.ఖాసిం, షేక్ మోయిన్, డి.న్యామతుల్లా, ఇర్ఫాన్ ఖాన్, రసూల్, డి.ఫయాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి జరిగే యోగ పోటీలకు వంశీధర్ ఎంపిక



కొల్లూరు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా గుంటూరు జిల్లా తాడికొండ మండలం, రావిలాపాఠశాలలో అండర్ 17 యోగ విభాగంలో యోగ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కొల్లూరు లోని శ్రీ సాయి వాసవి విద్యాసంస్థల నుండి బోయిన వంశీధర్ రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

## పలు శుభాకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యక్రమాలకు గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ దంపతులు హాజరు అయ్యారు. దర్శి పట్టణం, శివజనగర్‌లోని వివాహ వేడుకకు హాజరై వధూవరులు ప్రవీణ్ కుమార్ నాగయమునలను ఆశీర్వదించారు. సామంతపూడి గ్రామ పరిధిలోని నిమ్మారెడ్డి పాలెంలోని అమరా వారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను అశ్వీరాధించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో పాటు దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, శివరాజనగర్, నిమ్మారెడ్డి పాలెంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తమ్మన మల్లిఖార్జున రావు ఉన్నత పాఠశాల నుండి ఎన్ సి సి పరీక్షకు హాజరైన బాలికలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి పాఠశాల పాలక వర్గ అధ్యక్షులు పులికొండ మల్లికార్జునరావు అతిథిగా హాజరై విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి ఎన్.సి.సి పరీక్షకు హాజరైన 21 మందిలో 21 మంది ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10(A) మహిళా బెటాలియన్ సంబంధించి ఉత్తీర్ణత సాధించారన్నారు. బెటాలియన్ కో-కల్నల్ ఎస్.వి.ఎస్.సుదర్శన్ మరియు హవాల్దర్ అసిష్ సయ్యద్ విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ అమలు చేస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. చీరాల నియోజక వర్గంలో శనివారం స్థానిక శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు చేపట్టారు. ముందుగా ఈపురుపాలెంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి తొలి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల్లో భారీ స్పందన వచ్చిందన్నారు. వంద రూపాయలు సభ్యత్వ నమోదుకు ఐదు లక్షల మేర బీమా సౌకర్యం కలదన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు టిడిపి అధిష్ఠానం సభ్యత్వ నమోదును చేపట్టారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, కౌతరపు జనార్ధన్, చంద్రమౌళి, గంజి పురుషోత్తం, గజవల్లి శ్రీనివాసరావు, కొమ్మనబోయిన రజిని, నాగలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సభత్వ నమోదును విజయవంతం చేయాలి

### టిఎన్‌టియుసి పార్లమెంటు ఉపాధ్యక్షుడు షబ్బీర్



పొదిలి, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ నూతన సభ్యత్వ నమోదు, రెన్యూవల్ కార్యక్రమం ప్రారంభమైందని టిఎన్‌టియుసి ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ షబ్బీర్ అన్నారు. ఒంగోలు పార్లమెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో ముస్లిం సోదరులు మీ ప్రాంతాలలో అధికశాతం టీడీపీ సానుభూతి పరులచే సభత్వం చేపించాలని రసూల్ కోరారు. 100రూపాయలు పెట్టి సభ్యులుగా చేరితే తెలుగుదేశం పార్టీ వారికి కుటుంబ సభ్యుడికి ఏ ఆపద వచ్చిన వారికీ అండగా ఉంటుంది అని అన్నారు.పార్టీ సభ్యులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబనికి 5లక్షల రూపాయలు చెల్లిస్తుంది.అంతే కాక సాధారణంగా మరణించిన సభ్యుల మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు వారి కుటుంబనికి ఇస్తుది.అంతే కాక విద్య,వైద్య,ఉపాధి కొరకు సహాయం చేస్తుంది.కావున రాష్ట్రములో ఒంగోలు పార్లమెంట్‌లో అధిక సభ్యులను చేర్చి మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రయత్నం చేసి మన సత్తాను చూపాలని కోరారు.

## డీఎస్సీలో టీచర్ పోస్టుల సంఖ్యను పెంచాలి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో డీఎస్సీలో ఎస్జిటి టీచర్ పోస్టులు తక్కువగా ఉన్నాయని మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఎస్జిటి పోస్టుల సంఖ్యను పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య అన్నారు. ఈ సందర్భంగా సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకాశం జిల్లాలో ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తక్కువగా ఖాళీలు ఉన్నాయని కానీ ఖాళీగా ఉన్న పోస్టులనీ ప్రకటించకుండా తక్కువ పోస్టులను జిల్లా విద్యాశాఖ అధికారులు చూపిస్తున్నారని ఇలా అయితే టీచర్ పోస్టులకి సన్నద్ధం అయ్యే నిరుద్యోగులు చాలా నష్టపోతారని నవంబర్ నెలలో ఇచ్చే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకాశం జిల్లాలో పోస్టుల సంఖ్యను పెంచాలని లేకపోతే డీఎస్సీ అభ్యర్థుల తోటి నిరుద్యోగులంతా జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని భవిష్యత్తులో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులను కలుపుకొని ఆందోళనని చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని జిల్లా శాఖ అధికారులుని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి.నరేంద్ర, డి.శ్రీను, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో స్నేహ భావం కలిగి ఉండాలి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలీస్‌లు ప్రజలతో స్నేహ భావం కల్గి ఉండాలని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణదిన వారోత్సలా భాగంగా సిబ్బందికి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సైబర్ నేరాలు, సమాజంలో పోలీసులు ఎదురుకుంటున్న సవాల్, పలు అంశాలు పోటీలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది అధునాతన టెక్నాలజీ అంది పుచ్చుకోవాలన్నారు. వివిధ పనులు మీద పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా ఉండి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు.



## హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద

### సంస్థ సేవలు అభినందనీయం

### ప్రసంశించిన అధికారులు, నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఎంపీడీవో శోభన బాబు, ఎంఈఓ శ్రీనివాసులుతో పాటు పలువురు నాయకులు అధికారులు కొనియాడారు. స్థానిక మండల పరిషత్తు సమావేశం మందిరంలో శనివారం హబీబుల్లా సంస్థ ఆధ్వర్యంలో పేదలకుగొడుగులు చాపలు, ప్లాస్టిక్ బాక్సులు పంపిణీ కార్యక్రమ సభలో పాల్గొని మాట్లాడారు. హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాసులు, ఆర్టీసీ డిఎం జే సుందర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, మాజీ సర్పంచ్ ఎస్ కె జిలాని, అడ్వకేట్ షబ్బీర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పార్థసారథి, బండి అశోక్, బీవీ రెడ్డి, ఎస్బిఐ మేనేజర్ సాహు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునీల్ గుప్తా, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ కరిముల్ బి, రబ్బాని మౌలానా, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, రిటైర్డ్ ఎంఈఓ కె ఎలమందరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ ఎం సి హెచ్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గత ఆరు సంవత్సరముల నుండి పొదిలి మండల మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చైర్మన్ కరిముల్లా బేగ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మీ ద్వారా ఇంకా జరగాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు మీ కుటుంబానికి ఉండాలని పలువురు వక్తలు, ప్రముఖులు కొనియాడారు.

## ఐటిఐ కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం ఈపురుపాలెం ఎస్‌కె బామ్మ నాయుడు ఐటిఐ కళాశాల నందు ఐటిఐ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ కాన్వకేషన్ శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, చీరాల మండల మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తు అద్భుతంగా తీర్చిదిద్దుకోవచ్చని స్పష్టం చేశారు. పలువురు పారిశ్రామిక వేత్తలు సాధించిన విజయాలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 60 మంది ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, ఎస్‌కే బామ్మ నాయుడు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఏ సత్తార్, అధ్యాపకులు కె.వి.శేషయ్య, శైలజ, జ్యోతి, జిలాని పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల హాస్టల్‌ను తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి వారి ఆదేశముల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో గిద్దలూరులోని ప్రభుత్వ బి.సిబాలికల హాస్టల్, ప్రభుత్వ బిసి బాలురహాస్టల్ ,ప్రభుత్వ బి.సి కాలేజి బాలుర హాస్టల్, ఆది ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని మానసిక వికలాంగుల హాస్టల్‌ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. బిసి బాలికల హాస్టల్‌లో వాననీరు హాస్టల్ లోపలికి రావడం పట్ల ఆరాతీశారు. బాలుర హాస్టల్‌లో మురుకునీరు బయటకు పోయేందుకు సరైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బాత్రూంల నిర్వహణ పట్ల, మురికి నీరు నిలువ ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులకు దోమలతో ఇబ్బందులు ఏర్పడకుండా, వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలందరూ శ్రద్ధగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగటానికి హాస్టల్లో సరైన సదుపాయాలను కల్పించవలసి నదిగా ఆదేశించారు. వారికి మంచి ఆహారం, మంచి త్రాగునీరు, గాలి, వెలుతురు వచ్చేట్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే వారిపై అధికారులకు తెలియజేయాలన్నారు.

## వెలిగొండకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

### 28వ తేదీ మండల తహసీల్దార్లకు సిపిఐ వినతులు

### పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్ఎల్ నారాయణ పిలుపు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు, ముంపు గ్రామాల బాధితులకు తక్షణమే రూ.2వేల కోట్లను మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సిపిఐ నాయకులు ఎస్‌కె కాశిం అధ్యక్షతన శనివారం సాయంత్రం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోవడం పాలకుల దుర్మార్గమైన చర్యలకు నిదర్శనమని విమర్శించారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ గత ఐదు దశాబ్దాలుగా రాజలేని పోరాటాలను కొనసాగించిందని, దాని ఫలితమే నేడు నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నారు. ముంపు గ్రామాల బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ సిపిఐ మాజీ కార్యదర్శి పెద్దన్న, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథెంటిక్స్ పోటీలకు

### జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఎంపిక



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి.చందన అండర్ 17 విభాగం 200 పరుగు పందెంలో, ఎనిమిదో తరగతి చదువుతున్న ఎల్.వైష్ణవి లాంగ్ జంప్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు మీ పని సత్యనారాయణ తెలిపారు. ఈ విద్యార్థినులు కందుకూరులో టిఆర్ఎస్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ ఘనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల విజయనగరంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ ఇద్దరు విద్యార్థులను పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ జె.శ్రావణి తెలుపుతూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయినీలు ఏ.కోటేశ్వరమ్మ, జె.శ్రావణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.

## ఫ్యూచర్ ఆన్ సైన్స్ పోటీలలో వెలుగొండ విద్యార్థుల ప్రతిభ

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 24న చీమకుర్తిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన పోటీలలో మండలంలోని అంబేద్కర్ గురుకుల వెలుగొండ విద్యార్థులు ప్రతిభ కనపరిచి జోనల్ స్థాయికి అర్హత సాధించారని అంబేద్కర్ వెలుగొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. గణితంలో జూనియర్ విభాగంలో జియో బోర్డు గాను పి దేవజెరంజన్7వ తరగతి విద్యార్థికి ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో క్లైనో మీటర్కు కే నరేంద్ర 10వ తరగతి విద్యార్థికి ద్వితీయ స్థానం లభించిందన్నారు. వీరు ఈనెల 28 ,29 తేదీలలో జోనల్ స్థాయిలో కొండేపి లో జరిగే పోటీలకు అర్హత సాధించారన్నారు. పోటీలలో ప్రతిభ కనపరిచి మెడల్, ప్రశంసా పత్రాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర రావు ,వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు ,ఉపాధ్యాయులు సిబ్బంది ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.





# టిడిపి కుటుంబాన్ని పెంచుకుందాం

- సభ్యత్వం మీ కుటుంబానికి ఆర్థిక భరోసా - పార్టీ సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపట్టాలి
- రాష్ట్రంలోనే ఒంగోలును ప్రథమ స్థానంలో నిలుపుదాం
- ఒంగోలులో అట్టహాసంగా టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం
- లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఒంగోలు ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపట్టి టిడిపి కుటుంబాన్ని పెంచుకుందామని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల లక్ష రూపాయలు కట్టి ఇరువురు శాశ్వత పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. దామచర్ల కుమార్తె అనీషా తొలి సారిగా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు విషయానికి సంబంధించి చంద్ర బాబు నాయుడు నేతలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. రెండు సంవత్సరాలు ఉండే సభ్యత్వం సుమారు 60 లక్షలు వరకు చేయాలని సూచినట్లు తెలియజేశారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదును రాష్ట్రంలో ఒంగోలును ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. గతం కంటే నేడు కార్యకర్తకు ఆర్ధిక భరోసాను కల్పించిందన్నారు. రూ 100ల సభ్యత్వంతో రూ.5లక్షల ప్రమాద భీమాను కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపట్టాలని దామచర్ల క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, పార్టీ ముఖ్యనేతలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# జగన్‌రెడ్డి పాపాలు- రాష్ట్రానికి శాపంగా మారాయి

**విద్యుత్ సర్దుబాటు చార్జీల పాపం జగన్ రెడ్డిదే**

**జగన్ రెడ్డి హయాంలోనే డిస్కములకు అనుమతి**

**జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి - మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శ**



సంతమాగులూరు మేజర్‌న్యూస్: విద్యుత్ రంగంలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన పాపాలు రాష్ట్రానికి శాపంగా మారాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డరోడ్డు నందు స్థానిక గొట్టిపాటి అతిథి గృహంలో శనివారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత అసమర్థ నిర్ణయాల వల్ల ఇప్పుడు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడుతుందని ఒక అసమర్థుడు ముఖ్యమంత్రిగా ఉండటం వలన రాష్ట్ర పాలన అస్తవ్యస్తం అయిందని ఆయన విమర్శించారు 2023-24లో తీసుకున్న నిర్ణయాల వల్ల లేదు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల సర్దుబాటు భారం పడిందని ఆయన విమర్శించారు గత ప్రభుత్వ హయాంలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీలు పెంచేందుకు డిస్కములు ప్రభుత్వాన్ని అనుమతులు కోరాయని అక్టోబర్ నెలలో కమిషన్ ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక సాక్షి పత్రిక అబద్దాలను ప్రచారం చేస్తుందని ఆయన విమర్శించారు పాపాలను జగన్ రెడ్డి ప్రభుత్వం చేసి కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతోందని ఆయన మండిపడ్డారు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందని ఆయన తెలిపారు అమరావతి నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందని ఆయన అన్నారు రానున్న రోజులలో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చంద్రబాబు హయాంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు రాష్ట్రంలో కంపెనీలు పరిశ్రమలు పెట్టేందుకు ఇప్పటికే చాలా కంపెనీలు ప్రభుత్వంతో చర్చలు చేపట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు టిడిపి మండల అధ్యక్షులు గారి పత్రి వెంకటరావు మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ పార్టీ సీనియర్ నాయకులు చేవూరు వాసు రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కలెక్టర్ సమక్షంలో మహిళకు బాలిక దత్తత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఒంగోలు మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆశ్రయం పొందుతున్న రామకోటమ్మ అనే ఏడు సంవత్సరాల బాలికను చీరాల ప్రాంతానికి చెందిన సుజిని అనే మహిళకు తాత్కాలిక ప్రాతిపదికన జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా శనివారం దత్తత ఇచ్చారు. సుజిని చీరాల న్యాయస్థానంలో క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రకాశం భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి, డి.సి.పి.ఓ. దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెదేపాతోనే కార్యకర్తల సంక్షేమం

**రూ. లక్షతో శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే - రూ.100 సభ్యత్వంతో కార్యకర్తతో పాటు కుటుంబానికి భరోసా**

**ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు - ప్రతి ఒక్కరు విధిగా సభ్యత్వం తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు**



పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం కొండంత భరోసా అని, కార్యకర్తలకు సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మంగా చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని స్వీకరించాలని, కార్యకర్తలకు సభ్యత్వం అనేక రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా రూ.100 తో ఐదు లక్షల ప్రమాద బీమా ఉంటుందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి మట్టి ఖర్చులు నిమిత్తం వెంటనే 10 వేలు సాయం అందించడం జరుగుతుందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఉండడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# అపార్ ఐడి రూపకల్పన ప్రక్రియ వేగవంతంగా చేయాలి:కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐ.డి రూపకల్పన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ విషయమై శనివారం మండల విద్యాధికారులు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అపార్ ఐ.డీ. జనరేషన్ పురోగతిపై కలెక్టర్ ఈ సందర్భంగా సమీక్షించారు. అడ్మినిస్ట్రేషన్ రిజిస్టర్, ఆధార్ కార్డు, యుడైస్‌లలో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ వివరాలు సరిపోలినట్లయితే వారికి వెంటనే అపార్ ఐ.డి. జనరేట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన డేటా మేనేజ్మెంట్ కోసం అపార్ ఐ.డీ. రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అపార్ ఐ.డి. జనరేట్ ప్రక్రియ అని వేగవంతం చేయాలని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు.

## సిఎస్‌ఆర్‌యమ్‌ఓగా డాక్టర్ మాధవీలత బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ మాధవీలత సివిల్ సర్జన్ సి.ఎస్.ఆర్. యమ్.ఓగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఒంగోలు నందు బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నూతన ప్రకాశం జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వైద్య అధికారిగా, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారిణిగా 25 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించారు. కోవిడ్ సమయంలో చీరాలలో డాక్టర్ మాధవిలత చేసిన సేవలను కొనియాడారు. ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు, సూపరిండెంట్ డాక్టర్ దుర్గ దేవి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్నామినేని కిరణ్, డాక్టర్ శ్రీదవి, డాక్టర్ బి.తిరుమలరావు, డాక్టర్‌బాలాజీనాయక్, వైద్యసిబ్బంది డాక్టర్ మాదవిలతని అభినందించారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని వెల్లల చెరువు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి చింత రామారావు సతీమణి చింత శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి గొట్టిపాటి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు చేవూరి వాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో రైతుల నుండి అర్జీలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయినవెంకట్ యాదవ్ తెలిపారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో స్థానిక సచివాలయం ప్రాంగణంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ షాకీర్ పాషా, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వేలో తప్పులు తడకలు ఉంటే రైతులు గ్రామసభలో తెలియజేయాలన్నారు. తాసిల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు రైతులు సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు. రీ సర్వేలో చేసిన భూములలో సమస్యలు ఉంటే అర్జీ రూపంలో కార్యక్రమంలో అందజేయాలని వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.

## తొలగించిన యానిమేటర్లను విధుల్లోనికి తీసుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నో ఏండ్లుగా మండల సమైక్యలో యానిమేటర్లుగా పనిచేస్తున్న ఎంతో మందిని కూటమి ప్రభుత్వం విధుల్లో నుంచి తొలగించడం దారుణమని, ప్రభుత్వం మారినంత మాత్రాన వారిని విధుల్లో నుండి తొలగించడం సరికా దని,కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి ఆక్షేపించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినంత మాత్రాన జీవనో పాధి కోసం విధులు నిర్వహిస్తున్న యానిమేటర్లను తొలగించటం సరికాదన్నారు. గ్రామాల్లో యానిమేటర్లు మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వారికి అందించే విధంగా పనిచేస్తున్నారన్నారు. తొలగించిన వారిలో కొంతమంది కోర్టును ఆశ్ర యించిగా వారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశా రు. కావున తొలగించిన యానిమెటర్లను మళ్ళీ విధుల్లోకి చేర్చుకోవా లని కూటమి ప్రభుత్వాన్ని యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

### డి.ఎస్.పి శ్రీనివాసరావు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు తెలియజేశారు. శనివారం వేమూరు,చుండూరు సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల లో నమోదయ్యున్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ యొక్క పూర్తి సమాచారం నమోదు కాబడి ఉందని మీపై పూర్తి నిఘా ఉంచడం జరుగుతుందన్నారు.ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్న,ఎక్కడ ఉన్న ఇట్టే తెలుసుకునే అవకాశం ఉందని అందుచేత జాగ్రత్తగా సత్ప్రవర్తన కలిగి ప్రవర్తించాలన్నారు. రౌడీ షీటర్ పై మరో కేసు నమోదు కాబడినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సత్ప్రవర్తన కలిగి జీవించాలని సూచించారు. ఆయనతోపాటు వేమూరు చుండూరు సిఐలు పి వీరాంజనేయులు,బి శ్రీనివాసరా వు నియోజక వర్గ పరిధిలోని ఐదు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రజలపై భారం మోపుతూ విద్యుత్ ఆదేశాలను రద్దు చేయాలి



రేపల్లె మేజర్ న్యూస్: విద్యుత్ ట్రూ అప్ చార్జీల 6072 కోట్ల రూపాయల భారాలను ప్రజలపై మోపుతూ ఇచ్చినా ఆదేశాలు రద్దు చేయాలని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో నిర్వహించినా సమావేశంలో మణిలాల్ మాట్లాడుతూ విద్యుత్ భారాలపై మాట తప్పిన కూటమి ప్రభుత్వం గత వైసీపీ ప్రభుత్వ అదనపు ధరకు విద్యుత్ కొనుగులు సాకుతో ప్రజల నెత్తిన భారం మోపినా కూటమి సర్కార్ వై.సి.పి ప్రభుత్వ దారిలోనే తెలుగుదేశం, బిజెపి,జనసేన ప్రభుత్వం కూటమిగా ఉమ్మడి బాదుడు ప్రారంభించిందని ఆరోపించారు. విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిపాదనలు చేసినా 6072 కోట్ల సర్దుబాటు చార్జీలు నవంబర్ నుండి వసూలు చేయాలని అనుకోవటం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తంచేశారు. నాలుగు నెలల్లో సూపర్ సిక్స్,ఇతర హామీలను అమలుచేయకుండా కాలయాపన చేస్తునా కూటమి ప్రభుత్వం భారాలను మోప టంలో మాత్రం ముందున్నదని ఎద్దేవా చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని,భారాలు తగ్గిస్తామని మాట ఇచ్చినా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వాగ్దాన భంగానికి పాల్పడిందన్నా రు.6072 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజల నెత్తిన వేసింది.మరో 11 వేల కోట్ల రూపాయలు పైగా భారం మోపటానికి సిద్ధమవుతున్నది. విద్యుత్ ఇతర రూపాల్లో ప్రజల నెత్తిన భారాలు మోపిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారు. ఈ సమావేశంలో సిపిఎం నేతలు కెవి.లక్ష్మణరావు,జె.ధర్మరాజు, డి.శ్రీనివాసరావు, కెవి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# 28న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 28న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్షను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరి యా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ విజ్ఞప్తి చేశారు. శనివా రం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ దీక్షలో బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాము అధికా రంలోకి వచ్చిన ఆరు మాసాలలో బాధితులందరికి పూర్తిగా చెల్లిస్తామని హామీ నిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రూ 906 కోట్లతో చేతులు దులుపుకుందని ఆరోపిం చారు. మరణించిన బాధితుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎగ్రేషియా ఇస్తామని,ఇచ్చిన హామీని మరచిపో యారని ఆయన అన్నారు. 9.25 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిందన్నారు. 28న విజయవాడలో జరిగే మహా విజ్ఞాపన దీక్షలో అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు. సమావేశంలో ఏఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ముగిసిన భూ సంరక్షణ రీ సర్వే గ్రామసభలు



రేపల్లే, మేజర్‌న్యూస్: భూ సంరక్షణ రీ సర్వే గ్రామ సభల ద్వారా నిర్వహించడంతో ఎంతో మందికి మేలు చేకూరిందని తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు.శనివారం అరవపల్లి పంచాయతీలు రైతుల వద్ద నుంచి వినతి పత్రాలు స్వీకరించి గ్రామ సభలు ముగింపు పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాపట్ల వారి ఆదేశాల మేరకు రేపల్లె మండలంలో నిర్వహించిన గ్రామసభలు ముగిశాయని తహశీల్దార్ తెలిపారు.గతంలో జగనన్న భూ సంరక్షణ రిసర్వే లో రేపల్లె మండలంలో జరిగిన గ్రామాల్లో రీ సర్వే పై వచ్చిన అభ్యంతరాలను ప్రజల వద్ద నుండి స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ లో భాగంగా రేపల్లె మండలం అరవపల్లి గ్రామానికి సంబంధించిన గ్రామసభ నిర్వహించి ప్రజల వద్ద నుండి అభ్యంతరాలు విజ్ఞప్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈనెల 22 ,24, 26 తేదీల్లో రేపల్లె మండలంలో నిర్వహించిన భూ రక్ష రీ సర్వే అభ్యంతరాలు పై నిర్వహించిన గ్రామసభలు ముగిశాయని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి లోయ బాబు నాంచారయ్య,మండల సర్వేయర్ బ్రహ్మయ్య, ఆర్ ఐ పెదలంక రాంబాబు, ఎలక్షన్ డీటీ నిరంజన్, మండల ఏఓ రమేష్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు విలేజ్ సర్వేస్ అసిస్టెంట్లు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేమ్స్ హై స్కూల్ లో ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం



టౌన్, మేజర్‌న్యూస్: ఆంగ్ల భాష దినోత్సవం(ఏప్రిల్ 23) పురస్కరించుకొని బాపట్ల జేమ్స్ స్కూల్ నందు శనివారం ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాపట్ల పట్టణం శృంగారపురం జేమ్స్ హై స్కూల్ నందు విద్యార్థులు ఆంగ్ల భాష గొప్పతనాన్ని తెలుపుతూ వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని వివిధ విద్యాసంస్థల అధ్యాపకులు సందర్శించి విద్యార్థులను వారి ప్రతిభను గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా జేమ్స్ స్కూల్ డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ గౌతమ్ సాంస్కృత మార్పిడికి సాధనంగా ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భష యొక్క ప్రభావాన్ని గుర్తించడం దీని లక్ష్యం అని అన్నారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ కోసం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిన భాషగా ఇంగ్లీష్ ఇపుడు ఆమోదింపబడింది. ఆంగ్ల భాషపై తీవ్ర ప్రభావం చూపిన ప్రముఖ నాటక రచయిత విలియం షేక్స్పియర్ జన్మదినాన్ని పరస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థుల నుండి వివిధ రకాల ప్రాజెక్టులు సందర్శనగ ప్రదర్శించారని తెలిపారు. ఆరో తరగతి విద్యార్థులు జాశ్విత, సూర్య హరిజ్యోతి ప్రాజెక్టులను ప్రత్యేకించి అభినందించారు పలువురు.

## విద్యార్థులు పోలీసు విధుల గురించి తెలుసుకోవాలి




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యార్థులు పోలీసు విధి,విధానాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని వేమూరు ఎస్ ఐ రవికృష్ణ తెలియజేశారు.శనివారం పోలీస్ స్టేషన్లో వేమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,ప్రజలు, పోలీసుల మధ్య ఉండాల్సిన సమన్వ యం, పోలీసులకు అందే సమాచారం, సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు సమాచారం ఏ విధంగా అందించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. వాకీ-టాకీ పనిచేసే విధానం,సమాచారం అందే విధానాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. తన సొంత స్వగ్రామం అయిన మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం వలన పాఠశాలలో హాజరు శాతం బాగా పెరిగిందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే పౌష్టికాహారం వలన విద్యార్థులు అటు శారీరకంగాను, మానసికంగానూ దృఢంగా ఉండి మంచి విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుతము సరఫరా చేసే బియ్యం స్థానంలో ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేయగలిగితే పిల్లల పౌష్టికాహారం ఇంకా చాలా బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తాం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైలులోని ఖైదీలకు ప్రభుత్వం తరపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయ సేవలు అందిస్తామని లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు పరిటాల సురేష్ అన్నారు. సబ్ జైలులోని ఖైదీలతో శనివారం సురేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జైలులోని ఖైదీలకు అందుతున్న భోజన సదుపాయాలు గురించి, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలర్ వెంకట రమణ, ఖైదీలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్‌లో ఏఎస్ఐ జిలాని



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గిద్దలూరులోని అనూష పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని పాల్గొని పోలీస్ స్టేషన్ గురించి, కేసుల గురించి అనుష స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకే పోటీలు



రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు దోహదపడతాయని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్శులకు శనివారం డ్రాయింగ్, ఆర్ట్ డ్రాఫ్ట్ మరియు క్రియేటివ్ రైటింగ్ లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. 7 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు కృతజ్ఞత కలిగిన హృదయము అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం అంశాలలో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. 11 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వయసున్న విద్యార్థులకు పాడలేని హీరోలు అనే అంశంపై వ్యాసరచన మరియు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. యాక్సిస్ బ్యాంక్ మార్కెటింగ్ మేనజెన్ ఉదయ్ మాట్లాడుతూ.. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. విద్యార్థి దశ నుంచే పోటీ తత్వం అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యనాధులకు ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: యనాధులకు ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి యాకసిరి నరసింహారావు అన్నారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం చేపల మార్కెట్ వద్ద రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యాకసిరి నరసింహారావు యనాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా యానాది సంఘాల నాయకులు ఆయా జిల్లాలలోని కలెక్టర్లను కలసి కాల్వ కట్టలు,రోడ్ల పక్కన ఉన్న యనాధులకు ఆధార్ కార్డ్ మంజూరు చేసి తద్వారా రేషన్ ,ఓటు ,పెన్షన్ వంటి పథకాలను యనాదులకు వర్తించేటట్లు చేయాలని కోరామన్నారు. స్పందించిన కలెక్టర్లు ఆయా మండలాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. శుక్రవారం పాతనందయపాలెంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆధార్ కార్డులు మంజూరు కాలేదన్నారు.రెక్కాడితే కానీ డొక్కాడని యనాధులు పనులు మానుకొని ఆధార్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నార న్నారు.యనాధులకు ప్రత్యేక ఆధార్ సెంటర్లును ఏర్పాటు చేసి అందరికి ఆధార్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నరసింహారావు కోరారు.ఈ కార్యక్రమంలో కోమరగిరి శ్రీనివాసరావు, గున్నం మహేష్,ఉప్పు సత్యం, గున్నం వెంకయ్య ,పాలిపి అంజిబాబు,మచ్చా కోటేశ్వర రావు, అద్దురి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి సభ్యత కార్యక్ర మాలు మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టి గా పని చేసి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ బెల్లం జయం త్ బాబు పేర్కొన్నారు. స్థానిక మండల టీడిపి కార్యాల యం వద్ద శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కార్యకర్త ఇంట్లో నలుగురికి టిడిపి సభ్యత కార్యక్ర మాలు నమోదు అయ్యేలా చూడాలన్నారు. దీనివలన పార్టీకి పట్టిష్టమే కాకుండా, పార్టీ కార్యకర్తలకు ప్రయోజ నం కలుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలు టిడిపి నాయకులు సమిష్టిగా పనిచేసే టిడిపి సభ్యత కార్యక్రమాలు విజయ వంతం చేయాలని నాయ కులు కామని విజయకు మార్, బెల్లంజయంత్ బాబు కార్యకర్తలకు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయ కులు బెజవాడ వెంకటే శ్వర్లు, ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 14న జాతీయ లోక్‌అదాలత్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 14న జరుగుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టు పరిధిలోని న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, మునిసిపల్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ అధికారులకు శనివారం న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆయన తెలియజ శారు. హైవేలపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు హితవు పలికారు. జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్లను జడ్జి పోలీస్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులకు అవగాహన కల్పించి, వారి కేసులను రాజీ చేసుకునేలా చూడాలని, తద్వారా ఇరుపక్షాలు సంతోషపడతారని తెలియజేశారు. సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, టెలిఫోన్ కేసులు, బ్యాంకుల ప్రీలిటిగేషన్ కేసులు, రాజీ చేసుకోవాలని జడ్జి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం.రంగారెడ్డి, న్యాయవాది సంగీతరావు ఏ.జి.పి, న్యాయవాదులు పి.రాజశేఖర్ రెడ్డి, కె.హిమ శేఖర్ రెడ్డి, జె.రంగమోహన్, కే.పోలయ్య, ఎం.పిచ్చయ్య యాదవ్, కే.జనార్ధన్ రాజు, షేక్ ఆదిల్, కంభం ఇన్స్పెక్టర్ కే.మల్లికార్జున, గిద్దలూరు ఇన్స్పెక్టర్ కె.సురేష్ రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు, బేస్తవారిపేట యస్ఐ యస్.వి.రవీంద్రా రెడ్డి, అర్ధవీడు ఎస్సై బి.పవన్ కుమార్, కోమరోల్ యస్ఐ జి.నరసింహారావు, కంభం హెడ్ కానిస్టేబుల్, కోర్టు కానిస్టేబుల్స్, గిద్దలూరు తాహసిల్దార్ ఎం.ఆంజనేయ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ పి.రాజేష్ కుమార్, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి, గిద్దలూరు నగర పంచాయతీ మేనేజర్ బి.వి.రంగారావు, నగర పంచాయతీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్‌కె జె.ఖాదర్ వలి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఆక్రమణలు తొలగించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ విగ్రహం ప్రక్కనే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన దుకాణాన్ని తొలగించాలని కోరుతూ భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు నమోదయింది.శనివారం ఈ మేరకు దళిత రాజ్యం వ్యవస్థాపక అధ్యక్షుడు జాలాది ఇస్సాకు(బుజ్జి) ఫిర్యాదును స్టేషన్లో అందజేశారు. అనంతరం ఇస్సాకు మాట్లాడుతూ తాను దళిత రాజ్యం పేరిట సంఘాన్ని స్థాపించి దళిత ప్రజల సేవకు కృషి చేస్తానన్నారు. ఈ క్రమంలో భట్టిప్రోలు మార్కెట్ యార్డు వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దాతల నుండి సహాయ సహకారాలను అందిపుచ్చుకుని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.విగ్రహం ప్రక్కనే దళిత రాజ్యం కార్యకలాపాల నిర్వహణకు కార్యాలయ భవనాన్ని (కమ్యూనిటీ హాల్)నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో దళిత రాజ్యం సంఘంలో సభ్యుడుగా ఉన్న పేర్లి మోజెస్ ఆ స్థలంలో అక్రమంగా దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ఆ స్థలంలో గుట్కాలు,సిగరెట్లు మరియు మద్యం తాగే వారికి సౌకర్యవంతమైన పదార్థాలను విక్రయిస్తూ ఆ ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా మోజేసు ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించి ఉండటం వలన అతనిని తమ సంఘం నుండి తొలగించినట్లు ఇస్సాకు తెలిపారు. కావున తమ సంఘం నందు ఎటువంటి సభ్యత్వం లేని మోజేసు చేస్తున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల తగు చర్యలు తీసుకొని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించి అంబేద్కర్ గౌరవ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా దళిత రాజ్యం కమిటీలో నూతన కార్యవర్గ సభ్యుడుగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన పీజీ అరుణ్ శాస్త్రిని ఎంపిక చేసుకున్నట్లు ఇస్సాకు తెలిపారు.ఇకపై దళిత రాజ్యం కార్యక్రమాలను అరుణ శాస్త్రి ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గం లో నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కంభం సురేష్, పెనుమాక రత్నబాబు, నాగేశ్వరరావు.తలతోటి సందీప్ తదితరులు ఉన్నారు.

# శ్రీభగీరథ ఉప్పర సేవా సంఘం నూతన కమిటీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజక పరిధిలోని (గిద్దలూరు, రాచర్ల, కొమరోలు) మండలాల నూతన కార్యవర్గం శ్రీ భగీరథ సగరలేక ఉప్పర సేవా సంఘం గిద్దలూరు పట్టణ పరిధిలోని గిద్దలూరు రాచర్ల కొమరోలు మండలాల సగర కులస్తుల సమావేశం శ్రీ కాళికాంబ దేవాలయం (వీరన్న బావి దగ్గర) నందు దండూరి సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో అధ్యక్షుని తొలి పలుకులుగా సగర వంశస్తులందరూ భవిష్యత్తులో ఆర్థికంగా సామాజికంగా ఉద్యోగ విద్య, వైద్య పరంగా అభివృద్ధి చెందడానికి సగర వంశస్థులు ఐకమత్యంగా ఉండి సంఘాన్ని ముందుకు తీసుకుపోవాలని వారు కోరారు. తదుపరి సగర సేవా సంఘం కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దండూరి సోమయ్య, ఉపాధ్యక్షులుగా గిద్దలూరు మద్దులెటీ, గౌరవాధ్యక్షులుగా మజారి రాములు, ప్రధాన కార్యదర్శిగా జూటూరు చిన్న సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులుగా దండబోయిన రమణ, కొప్పుల పెద్ద నరసింహులు, కసినబోయిన వెంకట స్వామి,కోశాధికారిగా కూరాకు మూర్తయ్య, గౌరవ సలహాదారునిగా ఎగ్గోని వెంకటేశ్వర్లులి వారిని ఎన్నుకోవడం జరిగింది.

# రెవెన్యూ రీ సర్వే గ్రామసభకు 84 అర్జీలు




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకపాడు గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ రీ సర్వే గ్రామ సభకు రైతుల నుండి భారీగా 84 అర్జీలు దాఖలయ్యాయి. ఈ రీ సర్వే గ్రామ సభకు వచ్చిన అర్జీలకు సంబంధించి 45 రోజుల్లో పరిష్కరించనున్నట్టు గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంతనూతలపాడు మండల తాహ సిల్దార్ వేమూరి. ఆదిలక్ష్మి తన ప్రసంగంలో తెలిపారు. రీ సర్వే గ్రామసభను రైతులు సద్వినియోగపరుచుకోవాలని తాహసిల్దార్ ఆదిలక్ష్మి కోరారు. ఈ గ్రామ సభకు చిలకపాడు సర్పంచ్ బొలినేని. కోమలి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి నాయకులు బొల్లినేని. మధుసూదన్ రావు, కొంకా చిన్నారావులు, ఆర్ఐ రామ్ తేజ, చిలకపాడు విఆర్ఓ. కె.హనుమంతరావు, గ్రామ సర్వేయర్ బి.హరికృష్ణ, మండల ఇన్చార్జి సర్వేయర్ ప్రవీణ్ కుమార్, లైసెన్స్ సర్వేయర్ తేళ్ళ కోటేశ్వరరావు, గ్రామాల సర్వేయర్లు బ్రహ్మేంద్రం, మల్లేశ్వరి, మాధవరావు, సుధాకర్, గ్రామాల నాయకులు పాతూరి కృష్ణయ్య, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ భీమా కార్యకర్తలకు ధీమా



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక 54 పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన దాదా కంభం 54వ శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అత్తర్ షైక్ హుస్సేన్ (దాదా) మాట్లాడు తూ దేశంలోనే కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించినటువంటి పార్టీ భరోసా ఇచ్చినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈసారి కార్యకర్తలకు ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షల కు పెంచడం జరిగింది. అదేవిధంగా మ ట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతా ఉంది. అలాగే విద్య వైద్యం ఉద్యోగానికి కూడా భరోసా కల్పించడం జరిగిందన్నారు. 54 బూత్ కన్వీనర్ పి.నాగూర్ వలి, ఖాన్ సయ్యద్, ఖాసిం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి శాఖా గ్రంథాలయాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్నా రికార్డులను, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయానికి పరిపాలనా సంబంధ మైన కొన్ని సూచనలు ఇచ్చారు. మండల పరిధిలో గ్రంథాలయానికి రావలిసిన సెస్ తప్పనిసరిగా వసూలు చేయాలని, ధరావత్తు సభ్యులను ఎక్కువ మందిని చేర్చాలని, నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి గ్రంథాలయ పూర్తి సమాచారాన్ని అందులో ఉంచాలని, నవంబర్‌లో జరగబోయే వారోత్సవాలను పండుగ వాతావరణం కనిపించేలా అన్ని సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు.

## శాఖ గ్రంధాలయం తనిఖీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక శాఖ గ్రంథాలయంలో పాఠకులను ఎక్కువగా వచ్చేలాగా చూసి సభ్యత్వాలు కట్టించి గ్రంథాల వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాల య నిర్వా హకులు ఉమ్మడి వర్ధన్ రాజు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలన అందరి లక్ష్యం

మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సమూలన నిర్మూలనే లక్ష్యమని బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ బాషా పేర్కొన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలను అందించుటలో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ వారు సమిష్టి కృషి చేసినప్పుడే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. శనివారం హెల్ప్ టిఐ, డి.ఐ.సిని మార్టూరుకమ్యూనిటీ హెల్త్ సెంటర్లోని ఐసిటిసి సెంటర్‌ను సందర్శించి పలు రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగు సూచన సలహాలు తెలియజేయడం జరిగినది. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మరణాలు శాతం తగ్గే విధంగా వారి క్రమం తప్పకుండా మందులు వాడే విధంగా, ఎవరైనా మధ్యలో ముందు ఆపేసినట్లయి తేవారు తిరిగి ముందులు వాడే విధంగా చూడాలని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి విస్తరించకుండా ప్రజలకు ఆ వ్యాధి ఎలా సోకుతుందో మీకు తెలుసా ఐఈసి క్యాంప్ ద్వారా క్షేత్రస్థాయి



వరకు యోగాహన కార్యక్రమం నిర్వహించాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ జిల్లాలో అత్యధిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని స్థాయిలో డిసెంబర్ ఒక్కటి వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మార్టూరు అవుట్ రిచ్ వర్కర్స్ కె.దుర్గా, జె.రూతు, ప్రమీల, సరోజినీ, రమ్య, ఐసిటిసి కౌన్సిలర్ సానం శ్రీనివాసరావు, ఎల్‌టి వసంత తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను కలిసిన ఏపిటిఎఫ్ నేతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ.కిరణకుమార్ ను ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, కే.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## టీడీపీకి యువతే మార్గ దర్శకులు



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి యువత మార్గ దర్శకులు అని, టిడిపి జండాను తమ బుజ స్కందలు పై మోసిన కార్యకర్తలు సేవలు మరువ లేనివని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. దర్శి నియోజకవర్గంకు చెందిన కార్యకర్తలు యువగళం పాదయాత్ర లో రవి నాయుడు ఆధ్వర్యంలో వాలంటీర్‌లుగా పనిచేశారు. మంగళగిరిలోని రవి నాయుడు కార్యాలయంలో శనివా రం ఆయన ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వం నమోదు, పునర్దారణ చేసుకున్నారు. యువత ముందుండి టిడిపి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి లబ్ధిదారులకు పథకాలు అందించే బాధ్యత యువత దేనని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. దర్శి కి చెందిన యువ గళం వాలంటీర్‌లు శనివారం రవి నాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మం చౌదరి, మరి కొందరు సభ్యత్వ నమోదు, పునర్దారణ చేసుకున్నారు.

## సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ మురళీ



దర్శి, మేజర్‌న్యూస్: సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దర్శి ఎస్ఐ మురళీ కోరారు. జిల్లా ఎస్పి దామోదర్ సూచనలు, సలహాలు మేరకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. బ్యాంకు ప్రతినిధులు మని లోన్ ఇస్తామని ఫోన్ చేసి మీ వ్యక్తిగత సమాచారం అయినటువంటి బ్యాంకు అకౌంట్ నెంబర్, కేడిట్ కార్డు,డెబిట్ కార్డు వివరాలు, ఒ.టి.పి నెంబర్ అడిగితే ఎట్టి పరిస్థితులలో చెప్పవద్దు అని ప్రజలను కోరారు. ఏ బ్యాంకు గాని సంస్థలు గాని అకౌంట్ వివరాలు గాని ఒ.టి.పి అడగవని అన్నారు. ఇటువంటి నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ఎస్ఐ మురళీ కోరారు.

## అమ్మ ఆశ్రమానికి మిక్సీ బహుకరణ



మార్టూరు, మేజర్‌న్యూస్: అమ్మ ఆశ్రమంలో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు ప్రతిరోజు వృద్ధులకు అన్నదానం జరుగుతున్న ఆశ్రమానికి ఆరువేల రూపాయల విలువగల మిక్సీని అందజేశారు. టైలరింగ్‌లో శిక్షణ పొందుతూ ఆశ్రమానికి అవసరమైన మిక్సీ అందజేసిన మహిళలకు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## కార్తీక మాసంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని దొరువు బజార్లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం పట్టణంలోని కొండ కింద కొలువైన శ్రీ అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలు చెట్లు పెరిగి, వ్యర్థాలతో నిండి ఉండడంతో మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించేందుకుచర్యలు తీసుకున్నారు. అదేవిధంగా కొండపైన ఉన్న వాటర్ ట్యాంక్ నుండి నీరు లీకేజీ అవుతూ ఆలయ రహదారి పై ప్రవహిస్తూ బురదమయంగా మారడంతో రహదారిని, డ్రైనేజీ కాలువలను బాగు చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక



మాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ తరపున ఆలయానికి ఎటువంటి సహాయ సహకారాలు అందించాలన్న తామసిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పారిశుద్ధ్య కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, రత్తయ్య, ఖాదరబాషా, అరుణోధర్, తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ విజేతలకు అభినందనలు

చీరాల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఇస్తర్ల బాబురావు ఆధ్వర్యంలో షూటింగ్ బాల్ ఐదో సారీ విజయం. ఈనెల 19 ,20, 21 తేదీలలో అనంతపురంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 43వ సీనియర్ బాల బాలికల రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు రాష్ట్రం నుండి బాలబాలికలు 15 జిల్లాలు పాల్గొనగా బాపట్ల జిల్లా విశాఖపట్నంపై 3-0 తేడాతో విజయం సాధించి 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా చీరాల ప్రేమ హార్ట్ హాస్పటల్ నందు జరిగిన అభినందన సభలో అధినేత డాక్టర్ ఇస్తర్ల బాబురావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ పదవి చేపట్టి నుండి ఇది ఐదవ విజయం అని తనకు ఎంతో గర్వంగా ఉందని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి కారుకులైన కోచ్లు తుమ్మ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మ బుచ్చిరెడ్డి బాపట్ల జిల్లా



ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రలను అభినందించారు. ఆటలు ఆడటం వల్ల శారీరిక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, తన వంతు సాయం క్రీడలకు ఎప్పుడు ఉంటుందని డాక్టర్ ఇస్తర్ల బాబురావు తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులు అనిల్, శివ, వినయ్, కార్తీక్, ఆనంద్, రామ్ చైతన్య, అనిల్ కుమార్, రాజశేఖర్, శ్రీరామ్, రామ్ చరణ్, మురళి, చార్లెస్‌లు ఉన్నారు.

## సచివాలయాలను సందర్శించిన ఎంపీడీఓ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపల్లి, రెడ్డి చర్ల గ్రామ సచివాలయాలను స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి, ఈవోఆర్డి బ్రహ్మయ్యలు శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. విధిగా సమయపాలన పాటిస్తూ, బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం ఏదైతే ఏర్పాటు చేసిన సంక్షేమాలను, అంశాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిబద్ధతగా పనిచేయాలని సూచించడం జరిగింది. రికార్డులను సక్రమంగా నిర్వహించుకుని, పై అధికారులు ఆదేశించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపిస్తూ సచివాలయ స్థాయిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని, ఇబ్బందికరమైన సమస్యలను మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని కూడా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే ఈ సీజన్లో పంచాయతీకి సంబంధించిన అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యంలో



ఎటువంటి లోపాలు లేకుండా చేపడుతూ, నీళ్లు పంపిణీ జరిగే ప్రాంతాలు మరియు కొళాయిల వద్ద ట్యాంకుల వద్ద నీరు నిలువ లేకుండా చూసి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, చైతన్యవంతులను చేసి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి నారాయణకు పిహెచ్‌డి పట్టా ప్రదానంపై అభినందనలు

మార్టూరు, మేజర్‌న్యూస్: వలపర్ల గ్రామానికి చెందిన జంజనం లక్ష్మీనారాయణ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాయపూర్ చత్తీస్ ఘర్ 45వ వార్షికోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా మార్టూరు మండల పరిధిలోని వలపర్ల గ్రామానికి చెందిన జంజనం లక్ష్మీనారాయణ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్ విద్యార్థి పట్టాను(పీహెచ్డీ ) ఛత్తీస్ ఘర్ గవర్నర్ శ్రీరామ్ దేఖ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ వార్షికోత్సవానికి భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చతిస్గడ్ రాష్ట్ర విష్ణు దేవ సాయి, రాష్ట్ర హౌసింగ్ అండ్ అర్బన్ మంత్రి టోకెన్ సావు డైరెక్టర్ ఆఫ్ రాయపూర్ ఎన్ఐటి ప్రొఫెసర్ సురేష్ హవారే పాల్గొన్నారు. జంజనం లక్ష్మీనారాయణ పీహెచ్డీ పట్టాను అందుకున్నందుకు వలపర్ల గ్రామ ప్రజలందరూ అతనికి అభినందనలు తెలియజేశారు.

## ప్రమాదాలు జరగకుండా ముళ్ళ కంప తొలగింపు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: గొబ్బూరు వద్ద తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంలో హైవేకి ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను జెసిబి సహాయంతో పెద్దారవీడు ఎస్ఐ పి.అనిల్ కుమార్ తొలగించారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని వైడి పాడులో ఇంట్లో బట్టలు ఆరెస్తుండగా ప్రమాద వశాత్తూ సర్వీస్ వైర్ తగిలి విద్యుదాఘాతంతో బలుసుపాటి అచ్చమ్మ (50) అనే మహిళ మృతి చెందింది.

## శనగ విత్తనాల పంపిణీ ప్రారంభం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని రైతు భరోసా కేంద్రం 2లో శనివారం నాడు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇచ్చే శనగ విత్తనాల పంపి ణీ స్థానిక జడ్పిటిసి వెంకట నాయుడు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సెనగ విత్తనాల కొరకు ఎవరైతే దరఖాస్తు చేసుకొని నగదు అందజేశారో, వారికి నేటి నుండి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల తంబింప్రెషన్ తీసుకొని అనంతరం విత్తనాల ప్యాకెట్లు అందజేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శివరామిరెడ్డి, నాగేశ్వరరావు, మాధవ్, వివిఎ నాన్సీ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కళాకారులు దినోత్సవం



మార్టూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ కళాకారులు దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు, నంది అవార్డు గ్రహీత దొడ్డ మహేంద్రకి, ఎఫర్ట్ సంస్థలో పని చేస్తున్న శ్రీ సాలిమెట్ల జయరావుకీ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోటేశ్వర రావు, కార్యదర్శి సాంబశివరావు, కోశాధి కారి శ్రీనివాస రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన గోవా మద్యంపై ఎక్సైజ్ అధికారుల దాడి



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో బజాజ్ రికవరీ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి మధుప్రియ లాడ్జి వెనుక తన ఇంట్లో అక్రమంగా గోవా మద్యం నిల్వ ఉందన్న సమాచారంతో ఎక్సైజ్ శాఖ అధికారులు శనివారం దాడిచేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుంచి 50 (750 ఎంఎల్) ఫుల్ బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకే గోవా నుంచి మద్యం దిగుమతి చేసుకుని స్థానికంగా అమ్మేందుకు వ్యక్తి ప్రయత్నిస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఆ వ్యక్తి పై కేసు బైండోవర్ చేసి రిమాండుకి పంపిస్తామని ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ కొండారెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాలయ్య, కంభం ఎక్సైజ్ సిఐ కొండారెడ్డి, కంభం, మార్కాపురం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో రీ సర్వేపై గ్రామసభ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాలలో రైతుల భూములను సంభందించి సమస్యలు లేకుండా రీసర్వేతో పరిష్కారం అవుతున్నట్లు మండల డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, డిఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వేలో అభ్యంతరాలపై దరఖాస్తులు తీసుకున్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రీసర్వే వలన రైతుల భూములను హద్దులు గుర్తించి పూర్తివిస్తీర్ణం నిర్ణయించినట్లు అదేవిధంగా భూములు అక్రమాలకు గురికాకుండా ఉంటున్నట్లు రీసర్వేతో శాశ్వతంగా భూసమస్యలు పరిష్కారం అవుతున్నట్లు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకటేశ్వర్లు, డిఐ రాజేంద్రప్రసాద్, సచివాలయ సర్వేయర్లు శ్రీరాములు, గురుప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్సాగర్ ఆదేశాల మేరకు మండలంలోని భూమనపల్లి గ్రామంలో మండల నాయకులు వీరప్పనేని వెంకన్న చౌదరి అధ్యక్షతన విప్పర్ల శేషు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలన్నారు. పార్టీ సభ్యత్వాన్ని పెంచేందుకు విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించారు. విప్పర్ల వెంకటరామయ్య, విప్పర్ల వెంకటేశ్వర్లు, పవన్ గురుకృష్ణ, మంత్రి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో గొట్టిపాటి లక్ష్మి పర్యటన

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యర్తలు అభిమానులు పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.

# మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మహిళా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ తెలియజేశారు.శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దీపావళి నాటికి మహిళలకు ఉచిత గ్యాస్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈనెల 29వ తేదీ నుంచి ఉచిత గ్యాస్ కొరకు బుకింగ్స్ ప్రారంభమవుతాయని తెల్లరేషన్ కార్డు,ఆధార్ కలిగిన గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి మహిళ ఉచిత గ్యాస్ కొరకు బుకింగ్స్ చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన విధివిధానాలను వెలువరించిందని తెలియ జేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా పనిచేస్తున్నదన్నారు. జనవరిలో తల్లికి వందనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఇప్పటికే ప్రభుత్వం తెలియ జేసిందని ఆమె గుర్తు చేశారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కేంద్ర ప్రభుత్వం రాజధాని అమరావతికి ప్రత్యేక రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు విధి విధానాలు ప్రకటించడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.కూటమి ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయటం జరుగు తుందని అనురాధ తెలియ జేశారు.ఉచిత గ్యాస్ కు అర్హులైన మహిళలందరూ ఈనెల 29 నుంచి గ్యాస్ బుక్ చేసుకుని గ్యాస్ సిలిండర్ పొందాలనిసూచించారు.తీసుకున్న మరుసటి రోజునే మీ బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం మీరు చెల్లించిన నగదు జమ చేయడం జరుగుతుందని వివరించారు.ప్రతి మహిళ ఉచిత గ్యాస్ పథకం వివరాలు తెలుసుకుని సద్వినియోగపరుచుకోవాలని అనురాధ సూచించారు.

# మాలలకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మాలలకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య మాలలు ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, మాలల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు కొటికల బాల బాదుర్ల అన్నారు. శనివారం హనుమం తునిపాడు మండలంలోని వెంగపల్లి గ్రామంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నారని వర్గీకరణ పేరుతో వారికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో మాలలు త్యాగానికి ప్రతిరూపమని, అన్యాయం జరుగుతున్న ప్రతి ఒక్కరికి అండగా నిలిచారని ప్రభుత్వాలు కుట్రపూరితంగా వర్గీకరణ పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు సూచించిన నిబంధనల పాటించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్ము శ్రీను, గడ్డం తిరుపతయ్య మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉస్తెల బెంజిమెన్, ఉస్తేల రాజారావు, మాజీ సర్పంచ్ కూడలి చిన్నయ్య, బద్దెపూడి నాగయ్య కోడలు వెలుగొండయ్య కోడలు చేన్నయ్య, కూడలి మల్లికార్జున ధారా వెంకట్ కొండయ్య, బద్దెపూడి కొండలరావు, వెలుగొండయ్య, మేల వెంకటేశ్వర్లు కోడలు వెంకటేశ్వర్లు, బద్దెపూడి రవి, పగడాల చెన్నయ్య, కూడలి చ్చిన ఓబయ్య, విస్తెల చెన్నయ్య ,మేళం వెంకట కొండయ్య, ఎర్రయ్య, రామ్మూర్తి, పగడాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ, రెవెన్యూ భూముల గుర్తింపుకు జాయింట్ సర్వే



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామపరిధిలో అటవీ, రెవెన్యూ భూముల హద్దులను గుర్తించడానికి శనివారం సంయుక్త సర్వే నిర్వహించారు. గతంలో గ్రామానికి చెందిన కొందరు రైతులు జామాయిల్ చెట్లు వేసి ఇటీవల కొట్టడానికి రాగా అటవీ అధికారులు అభ్యంతరం తెలిపి భూమి తమపరిధిలో ఉన్నట్లు సర్వేచేసిన తరువాత నిర్ణయం తీసుకోవాలని సూచించి కొన్నినెలలుగా అటవీ, రెవెన్యూ అధికారులు సర్వేచేపట్టక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామానికి చెందిన రైతులు ఇటీవల ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జరిగిన ప్రజాదర్బార్ లో పిర్యాదు చేశారు. వెంటనే ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని అటవీ రెవెన్యూ అధికారులకు సూచించగా శనివారం జాయింట్ సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ముందుగా రికార్డులను పరిశీలించి తాత్కాలికంగా హద్దులు గుర్తించి మరొకసారి సర్వే చేపట్టి నిర్ధారించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో అటవీరేంజ్ అధికారి టి.ఉమామహేశ్వరరెడ్డి, అధికారులు అలీమ్, డి.బ్రహ్మయ్య, డిఐ రాజేంద్ర ప్రసాద్, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, సచివాలయ సర్వేయర్ శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

# పశుగణన పోస్టర్‌ను ఆవిష్కరించిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ భారతదేశంలో పశువుల పెంపకం జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహద పడుతుందని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో పశుగణన పోస్టర్‌ను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు ప్రాథమిక జీవనోపాధిగా పనిచేస్తుందని పసుగణన ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంక్షోభ సమయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ఆదాయ వనరుగా ఉంటుందన్నారు. 21వ అఖిలభారత పశుగణన చేపట్టేందుకు పశుసంవర్ధక శాఖ సిద్ధమైందని వివరాలు సేకరించి వారు ఇళ్ళ వద్దకు వచ్చినప్పుడు తమ వద్ద ఉన్న పశువులు, కోళ్ల సంఖ్యపై సరైన సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఇ.శ్రీసాయి, లైన్ స్టాక్ అసిస్టెంట్ షేక్.ఖాదర్‌బాషా, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, చావా సుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, కోటపాటి రాము పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదకొత్తపల్లి అంజయ్య నగర్‌లో శనివారం మద్దిపాడు, పెద్దకొత్తపల్లి వైద్యశాఖ సిబ్బంది ఎఎన్‌యంలతో కలిసి మురుగు కాల్వలలో, నీరు నిల్వ ఉన్న స్థలాలలో దోమలు పెరగకుండా ఎబెట్ చల్లించారు. దోమ లార్వాలను చంపివేయడం ద్వారా దోమలు ఉత్పత్తి కాకుండా నివారిస్తే కొంత మేర దోమల బెడద తప్పుతుందని వారు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి గుడిలో రజని ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని పాత బస్టాండ్ దగ్గర వెంక టేశ్వర స్వామి గుడిలో బండ్రెడ్డి రజని భక్తులకు స్వామి వారి చిత్ర పటము లు అందించారు. అనంతరం పండ్లు,స్వామి వారి లడ్డు ప్రసాదం అందించి గోవింద నామ స్మరణ చేయించారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు




తాళ్లూరు, మేజర్‌న్యూస్: భూ రీ-సర్వేలో సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని దోశకాయలపాడు గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. వివిధ భూ సమస్య లపై 65మంది రైతుల అర్జీలు అందజే శారు. ఈ సందర్భంగా అమే మాట్లాడు తూ గత ప్రభుత్వంలో కొన్ని గ్రామాల్లో రైతుల పొలాలు రీ-సర్వే చేసినట్లు చెప్పా రు. అందులో సవరణకు ప్రభు త్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీ సర్వే డీటీ ప్రశాంత్ మాట్లాడుతూ రీ సర్వేలో రైతుల సమస్యలు వెంటనే పరిష్కారించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట శివలక్ష్మి, విఆర్ఓ, గ్రామ సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బసవన్న పాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం




మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బసవన్నపాలెం గ్రామంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు, మండవ జయంత్ బాబు ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించబడి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎయంసి ఛైర్మెన్ మండవ రంగారావు హాజరయ్యారు. గ్రామపార్టీ అధ్యక్షులు కొప్పోలు విశ్వనాథం, మం డవ గోవింద రాజులు, ఆర్ల రామాం జనేయ ప్రసాద్, మండవ లక్ష్మీ నారా యణ, మండవ వీరాంజనేయులు, బాబ్బూరి రాంబాబు, యడవల్లి అరవిం ద్, బాబ్బూరి గౌతమ్, రెబ్బవరపు ప్రభా కర్, వీరగంధం శేఖర్, అబ్బూరి శేఖర్, కల్పసాయి,గ్రామస్థులు పాల్గొన్నారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న దుత్తా బాల ఈశ్వరయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణం 1వ వార్డులోని 204వ బూత్‌లో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య రూ.లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్విత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ 100లు చెల్లించి సభ్యత్వం తీసుకోవటం వలన రూ.5 లక్షలు ప్రమాద భీమా వర్తిస్తుందని, తెలుగుదేశం పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరూ టీడీపీ సభత్వం తీసుకొని పార్టీ బలోపేతానికి, మద్దతుగా నిలవాలన్నారు.

## వసతి గృహ విద్యార్ధులకు వైద్యపరీక్షలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం మద్దిపాడులోని బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్లలో చదువుతున్న విద్యార్ధులకు స్థానిక పిహెచ్‌సి డాక్టర్ ఆనందమోహన్ శనివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. చలికాలం ప్రారంభమౌతున్న దశలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్ధులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. విద్యార్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారిలో అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట హాస్టల్ వార్డెన్లు, సూపర్వైజర్ బాలకోటయ్య వైద్యశాఖ సిబ్బంది విద్యార్ధులు ఉన్నారు.

## కస్యాపురం గ్రామ సభకు 10 అర్జీలు



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని కస్యాపురం గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో 10 అర్జీలు వచ్చినట్లు తాహసిల్దార్ పి. సింగారావు తెలిపారు. ఈ 10 అర్జీలలో కొంతమందిని జాయింట్ చేసి పుస్తకాలు ఇచ్చారని, వారిని విడగొట్టి ఎవరికి వారిని విడదీసి ఆన్లైన్ చేయాలని 5 అర్జీలు, భూమి విస్తీర్ణం లో వ్యత్యాసాలు ఉన్నాయని 3 అర్జీలు, పేర్లు లో మార్పు పడ్డాయని, వాటిని మార్చాలని ఆరు అర్జీలు, పేర్లు తప్పు పడ్డాయని రెండు అర్జీలు వచ్చాయని తాసిల్దార్ సింగారావు తెలిపారు. రైతులు రీ సర్వే కారణంగా ఎదురైన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే యర్ సురేష్, వీఆర్వో సునీత గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ మేనేజర్‌పై రైతులు ఆగ్రహం

- గోల్డ్ లోన్ పెట్టిన నగదు అకౌంట్ వేసే విషయంలో బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్యం
- యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కి, రైతులకు మధ్య వాగివాదం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కామేపల్లి గ్రామంలో 2 బ్యాంకులు ఉన్నాయి అందులో ఒకటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మరొకటి యూనియన్ బ్యాంక్ అయితే ఈ బ్యాంకు ఉన్నప్పటి నుంచి ఈ బ్యాంకు పరిధిలో తొమ్మిది గ్రామాల ఈ బ్యాంకులో లావాదేవీలు కొనసాగుతున్నాయి అయితే ఈ తొమ్మిది గ్రామాలకు అధిక శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ ఉంటారు. అందులో రైతులు తమ పంటలు సాగు చేసుకునేందుకు బ్యాంకులో లోన్లు తీసుకుంటూ ఇస్తూ ఉంటారు అయితే కామేపల్లి యూనియన్ బ్యాంకు కు కొత్తగా మేనేజర్ రావడం జరిగింది అయితే బ్యాంకు మేనేజర్ పనితీరు సమయం పాటించకపోవడం రైతులపై విరుచుకు పడటం పనితీరుపై ఇటీవల విరుచుకొని పడడం రైతులకు బ్యాంకు మేనేజర్‌లకు వాగివాదం జరిగిన సంఘటన గతవారం కిందట యూనియన్ బ్యాంకు పరిధిలో చోటు చేసుకుంది బ్యాంకు మేనేజర్ సమయపాలన పాటించకపోవడంతో కాక పనులు కోసం వచ్చిన రైతులపై చులకనగా మాట్లాడటం బయటికి వెళ్ళమని చెప్పడం ఇలా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు బంగారం బ్యాంకులో లోను పెట్టేందుకు వెళ్లిన అది సకాలంలో అకౌంట్లో వేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు చెబుతున్నారు ఇదే విషయంపై గత వారం రోజు కిందట ఇలా చేస్తే ఎలా సార్ అంటూ రైతులు చెప్పడంతో మీరంతా బయటకు వెళ్ళండి అంటూ సమాధానం ఇవ్వడం జరిగిందన్నారు బ్యాంకు అభివృద్ధికి రైతులు సహకారం ఎంతో అవసరం అనే విషయాన్ని బ్యాంకు మేనేజర్ మరిచిపోయారు ఇక్కడ చాలామంది బ్యాంకు మేనేజర్ పనిచేసినప్పటికీ గోల్డ్ లోన్ పెట్టిన సాయంత్రం నాటికి వారి అకౌంట్లో నగదు వేసేది అన్నారు కానీ ఇప్పుడు వచ్చిన బ్యాంకు మేనేజర్ గోల్డ్ లోన్ విషయంలో అకౌంట్ వేసే విషయంపై మూడు రోజులు పాటు వెయ్యకుండా తిప్పుతున్నట్టు రైతులు చెబుతున్నారు. చతుకుపాడు వర్ధినేనివారి పాలెం గ్రామల నుంచి గోల్డ్ లోన్ కోసం వస్తే ఈ బ్యాంకు మేనేజరు గత నాలుగు రోజుల నుంచి తిప్పుకుంటూ తరువాత ఆ నగదు వారి ఖాతాలో జమపడింది. ఇక్కడ ఈ బ్యాంకు మేనేజర్ పనిచేయడం ఇలా ఉందని రైతులు అంటున్నారు ఎంతో మంది బ్యాంకు మేనేజర్ వచ్చినప్పటికీ రైతులను ఇలా మాట్లాడే వాళ్లు కాదని ఈ బ్యాంకు మేనేజర్ ఇష్టం వచ్చినట్టుగా రైతుల పట్ల విరుచుకుని పడుతున్నాడని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై బ్యాంక్ మేనేజర్ వివరణ తెలపగా బ్యాంకులో సిబ్బంది కొలత ఉండటంతో ఒక్కసారి రైతులు వివిధ రుణాల కోసం బ్యాంకు రావడంతో అందరికి సమాధానం చెప్పలేక బయట ఉండమని చెప్పానని తప్ప వారిపై విలుచుకుని పడలేదని బ్యాంకు మేనేజర్ సమాధానమిచ్చారు. వివిధ రుణాల కోసం బ్యాంకుకు వెళితే అక్కడ మేనేజరు ఈ రుణాల పని ఇప్పుడు కాదు అంటూ సమాధానం ఇస్తున్నాడని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే ఇలాగే ఉంటే డ్వాక్రా గ్రూప్ సభ్యులకు రుణాలు ఇస్తున్నారా ఇవ్వటం లేదా అనే కోణం ఆలోచించవలసిన విషయమే వీళ్లు కూడా పడిగాపులు కాసే పరిస్థితి ఉంటుందేమో ఏది ఏమైనప్పటికీ ఈ బ్యాంకులో ఏం జరుగుతుందో రైతులకు బ్యాంకు మధ్య ఈ వ్యత్యాసం ఏమిటో రీజనల్ మేనేజర్ విచారణ చేపట్టి బ్యాంకు సేవలు లావాదేవీలు కల్పించాలని యూనియన్ బ్యాంక్ పరిధిలో ఉన్న తొమ్మిది గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు మేనేజర్ పనితీరు మారకపోతే బ్యాంకు ముందు నిరసన కార్యక్రమం కూడా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు రైతులు ఆవేదనతో చెప్పారు. చివరకు బ్యాంకు మేనేజర్‌లకు రైతులకు మధ్య ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# రెవెన్యూ సదస్సులో పైడిపాడు గ్రామ సర్పంచ్ బాయ్ కట్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని పైడిపాడు గ్రామంలో శనివారం సచివాలయం పరిధిలో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నట్టు ఆ గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరికి రాత్రి ఆ గ్రామ రెవెన్యూ అధికారి ఫోన్లో సమాచారం అందించారు. అయితే శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రెవెన్యూ సదస్సుకు ఎమ్మార్వో కోర్టు పని నిమిత్తం రాలేకపోయారు. దీంతో కార్యాలయ సిబ్బందిచే ఈ రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. సర్పంచ్ రాకుండానే రెవెన్యూ సదస్సులు ప్రారంభించడం ఆశ్చర్యంగా ఉంది గ్రామ సర్పంచ్ ని పిలిపిస్తే ఉన్నది ఉన్నట్టుగా రెవెన్యూ సదస్సులో పలు సమస్యలపై ప్రశ్నిస్తారని అధికారులకు చమటలు పడ్డాయి. అందుకు ఏమో తనకి ఉదయం నుంచి ఫోను సమాచారం రాలేదని ఫోన్ కోసం ఎదురు చూశానని తనకి ఒంటి గంట అయినప్పటికీ కూడా ఎటువంటి ఫోను సమాచారం అందలేదని సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి సూర్య దినపత్రికకు వివరణ ఇచ్చారు. అయితే గ్రామాల్లో ప్రథమ పౌరుడు ఆ గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరికి ఈ సదస్సు ఎలా నిర్వహించారు ఆశ్చర్యకరంగా ఉంది అని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై ఎమ్మార్వో వివరణ కోరగా సర్పంచుకు ఈ గ్రామ సభలో తప్పనిసరిగా సమాచారం అందించాలని ఈ బాధ్యత ఆ గ్రామ విఆర్ఓపై ఉందని సూర్య పత్రికకి వివరణ ఇచ్చారు.

## దీపావళికి ఉచిత గ్యాస్ పథకం వెలుగునిస్తుందా?

బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ప్రకటిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం నిబంధనలు పూర్తిగా మాకు చేరలేదని అయినప్పటికీ ఎటువంటి నిబంధనలు జారీచేసిన అమలుకు అన్ని సిద్ధం చేసుకున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఇ బీ విలియ మ్స్ తెలిపారు. గడచిన తెదేపా ప్రభుత్వంలో దీపం పథ కం వినియోగదారులకు, బిలో పవర్ టి లైన్ తెల్ల రేషన్ కార్డు కలిగిన వినియోగదారులకు, ఉజ్వల యోజన పథకం వినియోగదారులకు ఆయిల్ కంపెనీలతో సంప్రదించి అమలు చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.పి ఎం ఎ వై పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉజ్వల యోజన పథకం ద్వారా జిల్లాలో 17 వేలు గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ నిబం ధనలు అనుసరించి పథకం కొనసాగించడం జరుగుతు ందని అన్నారు జిల్లాలో 1123 రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువుల సరఫరా జరుగుతుందని తెలిపారు.

# ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షం కారణంగా గ్రామాల్లో సైడ్ కాలువ లేక మురుగనీయులు ఇళ్ళ ముందే నిలిచిపోయి ఉన్నాయి. అయితే మా ఇంటి ముందు మురుగునీరు నిల్వ ఉన్నాయి, దుర్వాసన వస్తుంది కనీసం బీజింగ్ పౌడర్ చల్లించండి మురుగునీరు పోయే మార్గం చూపండి అంటూ మండల పరిధిలోని నర్సింగ్ హొల్ గ్రామానికి చెందిన కుంచాల బ్రహ్మయ్య గత మూడు రోజుల నుంచి మండల స్థాయి అధికారులకు ఫోన్లో సంప్రదించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఏమో హైదరాబాదు మా గ్రామ పంచాయతీ కార్యదర్శి లేకపోవడం రెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి ఇన్చార్జిగా ఇక్కడ కొనసాగుతుందని ఆయన తెలిపారు అయితే ప్రస్తుతం మా గ్రామాల్లో ఇళ్ళ ముందు మురుగునీరు తీసే నాధుడు కరువయ్యాడు కనీసం బీజింగ్ పౌడర్ చల్లించాలన్న పంచాయతీ కార్యదర్శి ఇంచార్జిగా ఉండటంతో నేను మూడు గ్రామాలు విధులు చేపట్టాలి సమాధానం ఇస్తుందని కుంచాల బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మురుగునీరు నిల్వ ఉండటం వల్ల వాటిలోకి దోమలు ఉత్పత్తి చెంది దోమలు దురదలు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇటు సర్పంచ్ చేయక అటు పంచాయతీ కార్యదర్శి చేయక అటు మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో ఆయన గోడును సూర్య దినపత్రికను ఆశ్రయించారు. దీంతో తన ఆవేదన తెలియపరిచారు ఏది ఏమైనప్పటికీ ఇళ్ళ ముందు మురుగునీరు తొలగించకపోవడం కనీసం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం విడ్డూరమే వాటితోపాటు విషయం తెలుసుకున్న మండల స్థాయి అధికారులు చేస్తాను అని సమాధానం చెప్పటమే తప్ప చేసింది ఏమీ లేదంటూ కుంచాల బ్రహ్మయ్య తమ గోడును విన్నపించుకున్నాడు. ఈ విషయంపై ఎంపీడీవో ఎం.వి.రమణమూర్తిని ఫోన్లో వివరణ కోరగా కుంచాల బ్రహ్మయ్య ఫోన్ చేసిన వాస్తవమేనని పంచాయతీ కార్యదర్శి అందుబాటు లేకపోవడంతో అక్కడ ఆ పని చేయనించలేకపోయామన్నారు అని ఎంపీడీవో వివరణ ఇచ్చారు.